# సిఐ రహస్య కామలీలలు..?



2 వ పేజీలో

**వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త:**
శాంతిభద్రతలు కాపాడావలసిన పోలీసులే చట్ట వ్యతిరేక చర్యలకు పాటుపడి కటకటాల పాలౌతున్నారు. ఖమ్మం ఏరియా ఎస్‌బి సిఐగా విధులు నిర్వహిస్తున్న తిరుపతి ఒక యువతితో రహస్యంగా ప్రేమాయణం కొనసాగిస్తుండగా హనుమకొండ కెయు పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడ్డాడు. మంగళవారం కాకతీయ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతగట్టు క్యాంపులో ఒక యువతితో ఉన్న సిఐ తిరుపతిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టు కున్నారు. కెయు పోలీసులు సిఐని అదుపులోకి తీసుకొని విచారి స్తున్నట్లు సమాచారం. ఈ సంఘటనలో పోలీసులు కళ్లు కప్పి యువతి పారి పోయింది. అయితే ఈ విషయం పోలీసులు గోప్యంగా సిఐని విచారిస్తున్నారు. అధికారికంగా పోలీసులు ఎలాంటి ప్రకటన చేయకపోవడం




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 12, జూన్ 2024 | 16 పేజీలు


# కాసుల మేటలు..!

వివరాలు 7 లో..



- వార్త కథనంతో కదిలిన డొంక
- అక్రమ ఇసుక తవ్వకాలపై అధికారుల ఆరా..?
- చట్టాలకు విరుద్ధంగా అనుమతులు
- రెవెన్యూ రికార్డులతో సరిపోలని సర్వే నెంబర్లు
- వెలుగు చూస్తున్న ఇసుకాసురుల అక్రమాలు

**ములుగు క్రైమ్,ప్రభాతవార్త:**
చట్టాలకు విరుద్ధంగా అనుమతులు, రెవెన్యూ రికార్డులతో సరిపోలని సర్వే నెంబర్లు, ఇసుక మేటలు తొలగింపు పేరుతో అక్రమాలు, ఏజెన్సీనే కదా అడిగే వారే లేరనుకున్నారు. ఎంచక్కా పథకం ప్రకారం ప్లాన్ చేశారు. అడ్డగోలు అనుమతులు పొందారు. ఇదే విషయాన్ని వార్త బట్ట బయలు చేసింది. ఇసుక అక్రమాలను ఎలుగెత్తి చాటింది. నమ్మలేని నిజాలను బయట పెట్టిన వార్త కథనంతో జిలాల ఉన్నతాధికారులు ఉలిక్కిపాటుకు లోనయ్యారు. అక్రమ ఇసుక మేటల వ్యవహారంపై ఆరా మొదలు పెట్టారు. జరుగు తున్న పరిణామాలతో అక్ర మార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి... ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం....

**-అక్రమ ఇసుక తవ్వకాలు...**

మంగపేట, ఏటూరునాగారం, కన్నాయి గూడెం, వాజేడు, వెంకటాపురం (నూగురు) మండలాలలో పట్టా భూములలో ఇసుక మేటలు తొలగింపు పేరుతో జరుగుతున్న అనేక అక్ర మాలపై షెడ్యూల్ ఏరియాలో అడ్డగోలు అనుమతులు అంటూ. వార్త నమ్మలేని నిజాలను బయట పెట్టిన విషయం విధితవే.


**వార్త ఎఫెక్ట్**



వార్త కథనానికి జిల్లా అధికార యంత్రాంగంలో కదలిక సమాచారం. షెడ్యూల్ ఏరియాలో అడ్డగోలు అను మతులతో అక్రమంగా పట్టాలు పొందిన గిరిజనేతరులు పట్టా భములలో ఇసుక మేటలు తొలగింపు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్నా అధికారులె ందుకు చర్యలు తీసుకోవడం లేదు, వీటి వెనక ఉన్న అనేక అంశాలపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించారని వినికిడి. ఈ క్రమంలో పట్టా భూములలో ఇసుక మేటల తవ్వకాలపై జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మహేందర్.జిను విచారణకు ఆదేశించారని విశ్వసనీయ సమాచారం.

2 లో..

# బడి గంటలు మోగే వేళ



## నేటినుంచి పాఠశాలల పునః ప్రారంభం

- ముస్తాబవుతున్న పాఠశాలలు
- ప్రభుత్వ బడుల్లో అలంకరణకు ఆదేశాలు
- అటు వెక్కిరిస్తున్న టీచర్ల ఖాళీలు
- ఇటు కనీస సౌకర్యాలు కరువు
- ఇప్పటికీ పూర్తికాని 'అమ్మ ఆదర్శ' పనులు
- పూర్తిస్థాయిలో అందని యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు
- కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు
- కొత్త ఏడాదిలోనూ విద్యార్థులకు తప్పని తిప్పలు

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**
వేసవి సెలవులు పూర్త య్యాయి మళ్లీ బడికి వేళవుతోంది.. ఓ వైపు ప్రైవేటు పాఠశాలలు సకల సౌక ర్యాలతో విద్యార్థుల తల్లి దండ్రులను రారామ్మని..స్వాగతం పలుకు తున్నాయి. మరో వైపు పలు సర్కారు పాఠశాలలు ఇంకా సౌకర్యాల లేమితోనే విద్యార్థులను ఆహ్వానిస్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాలతో బుధవారం నుంచి 2024-2025 విద్యా సంవత్సరం బడిగంటలు మోగనున్నాయి. విద్యార్థుల ఉరుకులు పరుగులు.. కేరింతలు మొదల వనున్నాయి. అటెన్షన్ ప్లీజ్..సైలెన్స్ ప్లీజ్ అంటూ టీచర్ల పని ప్రారంభం కానుంది. ఇక విద్యార్థులను స్వాగతం పలికేందుకు ఇప్పటికే సర్కారు బడుల్లో తరగతి గదులను అందంగా అలంకరించాలని విద్యాశాఖ ఆదేశాలు జారీచేశాయి. సర్కారు బడులు సమస్యలకు నిలయాలుగా మారాయి. వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా చోట్ల విద్యార్థులకు

- మండలంలోని ప్రతి నర్సరీకి రూ.2లక్షల 73వేల వ్యయంతో ప్రతి నర్సరీకి 10వేల మొక్కల పెంపకం టార్గెట్
- 3.60లక్షల మొక్కలు,రూ.9కోట్ల 88లక్షల వ్యయంతో 36 నర్సరీల్లో పలురకాల మొక్కల పెంపకం

# మొక్కలతో హరిత శోభకు.. అంతా సిద్ధం



2 లో..

# మొక్కలతో హరితశోభకు..'అంతాసిద్ధం'

మొదటి పేజీ తరువాయి
నెల్లికుదురు, ప్రభాతవార్త

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న ఆకుపచ్చ తెలంగాణే లక్ష్యంగా రాష్ట్ర తొలిముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముందుచూపుతో పర్యావరణ సమస్య తలెత్తకూడదనే ఏకైక లక్ష్యంతో తెలంగాణను ఆకుపచ్చతోరణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతియేటా హరితహారం పేరుతో లక్షలకోట్ల మొక్కలను 9విడుతలుగా నాటారు.కాగ 1విడుత 2015 జూలై 3న చిలుకూరి బాలాజీ ఆలయ ప్రాంగణంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించారు.2వ విడుత 2016 జూలై 8న నల్లగొండ జిల్లా చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో, 3వ విడుత 2017 జూలై



12న కరీంనగర్‌లో, 4వ విడుత 2018 ఆగష్టు1న నాటి సిఎం స్వంత నియోజవర్గం గజ్వేల్‌లో,5వ విడుత 2019లో గజ్వేల్‌లో, 6వ విడుత 2020జూన్ 5న మెదక్‌జిల్లా నర్సాపుర్‌లో,7వ విడుత 2021జూలై1న రహదారులకు ప్రాధాన్యత ఇస్తూ నాటి మంత్రి కేటిఆర్ పెద్ద అంబర్‌పేట కలాన్‌లోని ఓటర్ రింగురోడ్డుకు అనుకుని ఉన్న రిజర్వు ఫారెస్టు ఏరియాలో ప్రారంభించారు.8వ విడుత 2022 జూలైలో రాష్ట్రంలో ఉన్న ఖాళీ ప్రాంతాలను గుర్తించి విరివిగా మొక్కలను నాటారు.9వ విడుత తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ హరితోత్సవంలో భాగంగా 2023జూన్ 19న రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరులోని అర్బన్ ఫారెస్టు నాటి సిఎం కేసిఆర్ ప్రారంభించిన విషయం విధితమే.

కాగ ప్రస్తుతం వచ్చే 2024 జూన్/జూలై మాసంలో ప్రభుత్వం నిర్వహించే హరితహార మహోత్సవ కార్యక్రమం 10వ విడుత.ఈ 10వ విడుత హరితహార కార్యక్రమానికి ఓ ప్రత్యేకత సంతరించుకుంది,గత 9 విడుతలు ఒకే ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలోనే నిర్వహించబడ్డాయి,కాని ఈ 10వ విడుత హరితహారం కార్యక్రమం మారిన ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర హరితశోభకు ఉవ్విళ్ళుగుతూ,మరింత ఊతాన్ని ఇచ్చి పర్యావరణ సమతుల్యతను కాపాడి పశుపక్షాదులు,పాడిపంటలు,పరిశ్రమలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండేందుకు కృషిచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

నెల్లికుదురు మండలంలో గతం మాదిరిగానే ఈ సంవత్సరం హరితమహోత్సవానికి మండలంలోని 36 గ్రామపంచాయతీల్లో ఈజీఎస్ నర్సరీల్లో పెంపకం చేపట్టిన మొక్కలతో ఆకుపచ్చని హరితశోభకు ముస్తాబు వుతున్నాయి.వాతావరణ సమతుల్యం,అడవుల పెంపకంతో అడవుల విస్తీర్ణంపెంచడమే లక్ష్యంగా సాగుతున్న హరిత మహోజ్వల గట్టాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమైనట్లు స్థానిక ఎంపిడిఓ బాలరాజు తెలిపారు.'ప్రభాతవార్త'తో ఎంపిడిఓ మాట్లా డుతూ మండలంలోని ఉమ్మడి మండలంలోని 36 గ్రామపంచాయతీల్లో ( గ్రామ పంచాయతీకో నర్సరీ)చొప్పున ప్రతి నర్సరీకి 10వేల మొక్కల టార్గెట్‌తో 36 నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేశారు.మొత్తం మండలంలోని నర్సరీల్లో మొత్తం 36ఈజీఎస్ నర్సరీల ద్వార మొక్కల పెంపకం చేపడుతున్నాము.ఒక్కొక్క నర్సరీలో మొక్కల పెంపకం కేపాసిటి మేరకు జిపి కొక్కంటికి 10వేల మొక్కల టార్గెట్ లక్ష్యంతో ముందుకు పోతు న్నాము.ఈ క్రమంలో మొత్తం 36నర్సరీల్లో 19.6లక్షల మొక్కలు పెంచ బడు తున్నాయి.కాగ ఒక్కొక్క నర్సరీలో మొక్కల పెంపకంనకు అయ్యే వ్యయం రూ.2లక్షలు 73వేలు,కాగ మొత్తం 36 నర్సరీల్లో రూ.9కోట్ల82లక్షల వ్యయంతో మొక్కలను పెంచుతున్నామన్నారు.

**మొక్కలతో హరితశోభకు 3.60లక్షల మొక్కలు సిద్ధం...**

మండల వ్యాప్తంగా 36 నర్సరీల్లో 3లక్షల 60వేల మొక్కల పెంపకమే ధ్యేయంగా అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.ఈ మొక్కలను ఇంటి ఆవరణలో,చెల్కగట్లలో నాటు కునేందుకు వీలుగా ఉండే టేకు, సీతా ఫలం, జామ, నిమ్మ,ఉసిరిలతోపాటు చెరువుగట్లు, పొలాలు, రహదారుల వెంట నాటేందుకుగాను గానుగ,చింత వంటి నీడనిచ్చే మొక్కలను నాటు కునేందుకు సిద్ధంగా ఉన్నాయి.మండలంలోని 36 నర్సరీల్లో మొక్కలు



పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి.అనుకున్న స్థాయిలో మొక్కలను పంపిణీ చేసి,పంపిణీ చేసిన మొక్కలను బ్రతికించేందుకు ఈజీఎస్ నర్సరీల్లో తగరితీలో ఆయా శాఖల అధికారులు రంగం సిద్ధం చేసి సంరక్షణ చర్యలు తీసుకుంటున్నారు.

# బడి గంటలు మోగే వేళ

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడం, ఉన్న గదులు కాస్త శిథిలావస్థకు చేరడం, చాలా పాఠశాలల్లో తాత్కాలిక షెడ్లు వేసి పాఠాలు బోధించే దృశ్యాలు కనిపిస్తాయి. ఈ క్రమంలో గతంలో మన ఊరు-మన బడి, తాజాగా అమ్మ ఆదర్శ పాఠ శాలల పథకం ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు నత్తకు నడక నేర్పేలా కొనసా గుతున్నాయి. ఇదిలా ఉండగా మరోవైపు జూన్ మొదటి వారంలోనే పాఠశాలలకు చేరాల్సిన పుస్తకాలు, యూనిఫామ్స్ నేటి వరకు పూర్తిస్థాయిలో చేరలేదు. అలాగే ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది విద్యా సంవత్సరంలో పున:ప్రారంభంలో పాఠశాలలో సమస్యలే విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నాయి.

**నత్తనడకన 'అమ్మ ఆదర్శ' పనులు (బాక్స్)**

ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పనులు అంతంత మాత్రంగా నత్తనడకన సాగుతున్నాయి. కనీస మౌలిక సదుపాయాల కల్పనకు చేపట్టిన పనులు సగం కూడా పూర్తి కాలేదు. సాక్షాత్తు విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేమితో పనులు ముందుకుసాగడం లేదు. ఉమ్మడి జిల్లాలోని పాఠశాలల్లో ఇదే పరిస్థితి.

**టీచర్ల కొరత..**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు వెక్కిరిస్తున్నాయి. దీర్ఘ కాలంగా ఉద్యోగ విరమణతో ఖాళీ అయిన పోస్టులు భర్తీ కావడం లేదు. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు నిపుణుల పోస్టుల భర్తీ అంతం మాత్రంగా ఉందని, దీంతో విద్యార్థుల చదువులు భారంగా మారుతున్నాయనేది తల్లిదండ్రుల వాదన. ఈ క్రమంలోనే గత విద్యా సంవత్సర పదో తరగతి ఫలితాలపై ప్రభావం చూపింది. ఉత్తీర్ణత శాతం పూర్తిగా తగ్గిపోయింది.

**19 వరకు బడిబాట..**

ప్రభుత్వ పాఠ శాలలను బలోపేతం చేయడం.. బడి ఈడు పిల్లలందరికీ మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది బడిబాటా కార్యక్రమం నిర్వహిస్తోంది. చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలలకు రప్పించడమే లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ఈనెల 6వ తేదిన ప్రారంభించారు. ఈనెల 19వ తేదీ వరకు కొనసాగనుంది. గ్రామగ్రామన ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ ఉపాధ్యాయులు ఇంటింటికి ప్రచారం చేపడుతున్నారు. సర్కారు బడుల్లో చేరడంతో ఫీజులు మిగులుతాయని, యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తామని చెబుతున్నారు.

**విద్యా వ్యవస్థలో మార్పు కలేనా..?**

రాష్ట్రంలో విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చి 15 ఏళ్ల కావస్తున్నా విద్యావ్యవస్థలో మార్పు రావడం లేదు. అన్ని పాఠశాలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బోధన, బోధనేతర సిబ్బంది కొరత, ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమవుతోంది. ఈ క్రమంలో ఈ ఏడాది విద్యా సంవత్సరం పున:ప్రారంభంలో పాఠశాలల్లో సమస్యలే విద్యార్థులకు స్వాగతం పలుకుతున్నాయి.

# కార్పోరేట్ చేతిలో కీలుబొమ్మ బిజెపి సర్కార్

హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 11 ప్రభాతవార్త

కార్పోరేట్ల చేతిలో కీలుబొమ్మగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మారిందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ శాసనసభాపక్ష నేత జూలకంటి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీనివాసపురంలో హుజూర్‌నగర్ డివిజన్ పరిధిలోని నాయకుల, కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఛాయ్‌వాలా అని చెప్పుకుంటూ ప్రధాని నరేంద్ర మోదీ 10 సంవత్సరాలుగా దేశంలోని ప్రభుత్వ ఆస్తులను అమ్మి కార్పోరేట్ శక్తులకు పంచి పెడుతూ పేద, మధ్యతరగతి ప్రజలపై ఇష్టానుసారంగా పన్నులు వేస్తూ దోచుకోవడం జరుగుతుందన్నారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల విశ్వాసం కోల్పోయి అత్తెసరు సీట్లతో మిత్రపక్షాలు సహాయంతో అధికారంలోకి రావడం జరిగిందన్నారు. రాముడి పేరుతో కాశ్మీర్ పేరుతో గతంలో ఓట్లు దండుకున్న మోడీకి ఈసారి కాశ్మీర్, అయోధ్యలోని ప్రజలు ఓడించి బుద్ధిచెప్పారన్నారు. ఈసారి ఎన్నికల్లో వామపక్షాల బలం కేరళ, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లో పెరిగిందని అన్నారు. 10 సంవత్సరాల పాలనలో కెసిఆర్ దొరతనంతో పాలన చేసి ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తామిచ్చిన హామీలు రుణమాఫీ, డబుల్ బెడ్ రూం ఇండ్లు, పించన్ల పెంపు వంటి పథకాలు



అమలు చేయకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. కేంద్రంలోబిజెపి ప్రభుత్వం సైతం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో పార్టీ నాయకురాలు తంగెళ్ల వెంకటచంద్ర పార్టీజెండాను ఆవిష్కరించగా కార్యక్రమంలో జిల్లా సిపిఎం కార్యదర్శివర్గసభ్యులు నాగారపు పాండు, కొలిశెట్టి యాదగిరిరావు, నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, పాండునాయక్, పోసనబోయిన హుస్సేన్, బాలునాయక్, ములకలపల్లి రాములు, శీలం శ్రీను, మడూరి నర్సింహాచారి,తంగెళ్ల గోపరాజు, వెంగళరెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మినర్సమ్మ, పారుపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

మోత్కూర్ ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గి నట్లు డిసిఓ ప్రవీణ్ కుమార్ ప్రకటించారు. మంగళవారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన అవిశ్వాస తీర్మానానికి 13 మంది సభ్యులకు అవిశ్వాసం 9 మంది అవసరం ఉండగా 11 గంటలకు ప్రవేశపెట్టిన అవిశ్వాసం కంచర్ల అశోక్ రెడ్డిపై నెగ్గినట్లు ఆయన తెలిపారు. సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బుధవారం కొత్త చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు జిల్లా డిసిఓ అధికారి తెలిపారు.

## సిఐ రహస్య కామలీలలు ?

మొదటి పేజీ తరువాయి



శాంతిభద్రతలు కాపాడావలసిన పోలీసులే చట్ట వ్యతిరేక చర్యలకు పాటుపడి కటకటాల పాలౌతున్నారు. ఖమ్మం ఏరియా ఎస్‌బి సిఐగా విధులు నిర్వహిస్తున్న తిరుపతి ఒక యువతితో రహస్యంగా ప్రేమాయణం కొనసాగిస్తుండగా హనుమకొండ కెయు పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుపడ్డాడు. మంగళవారం కాకతీయ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతగట్టు క్యాంపులో ఒక యువతితో ఉన్న సిఐ తిరుపతిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. కెయు పోలీసులు సిఐని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ సంఘటనలో పోలీసులు కళ్ల కప్పి యువతి పారిపోయింది. అయితే ఈ విషయం పోలీసులు గోప్యంగా సిఐని విచారిస్తున్నారు. అధికారికంగా పోలీసులు ఎలాంటి ప్రకటన చేయకపోవడం గమనార్హం.

## మాలిపురంలో బడిబాట కార్యక్రమం

తిరుమలగిరి ప్రభాతవార్త:

మాలిపురం గ్రామంలోని ఎంపీయుపీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థుల నమోదులో భాగంగా టీచర్స్ ఇంటింటి ప్రచారం చేస్తూ ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనంతో పాటుగా గుణాత్మక విద్యా, నైతిక విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని అని, మన పాఠశాల నుండి ప్రతి సంవత్సరం గురుకుల, మోడల్ స్కూల్ పోటీపరీక్షలలో సీటు సాధిస్తూ విస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థినులు పర్వతం రిబిక, ఎదురుగట్ల సుప్రియలు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల తుంగతుర్తిలో సీట్ సాధించారని తెలిపారు. గుడిపాటి నరేష్, అజయ్‌కుమార్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు వార్త

# గిరిజన మత్స్యపారిశ్రామిక సొసైటీల ఎన్నికలు

## గూడూరు సొసైటీ అధ్యక్షుడిగా సోమన్న

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*

మండలంలోని ఏజెన్సీ గ్రామాల పరిధిలోని చేపల చెరువుల నిర్వహణకు సంబంధించి నూతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న గిరిజన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల కమిటీల ఎన్నికల ప్రక్రియను వారం రోజులుగా కొనసాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా గిరిజన సొసైటీల కమిటీల ఎన్నికలకు సంబంధించి ఏడు మండలాల్లోని 21 కమిటీల ఎన్నికల ప్రక్రియకు సంబంధిత శాఖల ఆధ్వర్యంలో నోటిఫికేషన్లు జారి చేసారు. ఈమేరకు ఈనెల 6 నుండి 18 వరకు ఈ ఎన్నికల ప్రక్రియను కొనసాగించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. గూడూరు మండలానికి సంబంధించి చిన్నఎల్లాపురం, బ్రాహ్మణపల్లి, అయోధ్యాపురం, మర్రిమిట్ట, దుబ్బగూడెం, మచ్చర్ల, గూడూరు, సీతానాగారం గ్రామాల్లో సొసైటీల కమిటీల ఎన్నిక ప్రక్రియను కూడా అధికారులు కొనసాగిస్తున్నారు. షెడ్యూలు ప్రకారం ఇప్పటి వరకు మండలంలోని మూడు సొసైటీలకు ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా ముగించారు. గూడూరు పంచాయతి పరిధిలో నూతనంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న గిరిజన మత్స్య పారిశ్రామిక సంఘం కమిటీ ఎన్నికను మంగళవారం స్థానిక గ్రామపంచాయతి కార్యాలయంలో నిర్వహించారు.



ఏకగ్రీవంగా జరిగిన ఈఎన్నికకు సంబంధించిన వివరాలను ఎన్నికల అధికారిగా వచ్చిన సహకారశాఖ సీనియర్ అసిస్టెంట్ ఎ శ్రీనివాస్ వెల్లడించారు. కొత్తకుంట చేపల చెరువుకు సంబంధించి కలకత్తతండా, కేశ్యతండా, భద్రుతండా, తాళ్లతండాలకు చెందిన సభ్యుల సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా వాంకుడోతు సోమన్న, వాంకుడోతు రాము, కార్యదర్శిగా వాంకుడోతు బాలకుమార్, కార్యవర్గ సభ్యులుగా గోల్యా, దూద్యా, చప్నా, చెన్ను, మంగీలాల్, రాజారాంలు ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికల పత్రాలను అసిస్టెంట్ సభ్యులకు అధికారులు అందజేసారు. ఈ ఎన్నికల ప్రక్రియలో అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా వెంకటేశ్వర్లుతో పాటు పెసా ఉపాధ్యక్షుడు దారావత్ కిషన్, మాజీ వార్డు సభ్యుడు వాంకుడోతు శ్రీను, డి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూరిల్లు దగ్ధం

*రేగొండ, జూన్ 11, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు నిప్పంటుకొని పూరిల్లు దగ్ధమైన సంఘటన మం డల ంలోని రామన్నగూడెంలో మంగళవారం ఉదయం జరిగింది. గ్రామానికి చెందిన బానోతు ప్రియాంక-వీరు నాయక్ దంపతులు ఉదయం ఇంట్లో దేవునికి దీపం పెట్టి పనికి వెళ్లిపోయారు. ప్రమాదవశాత్తు దీపం కిందపడి ఇల్లు మొత్తం తగలబడింది. చుట్టుపక్కల గ్రామస్తులు గమనించి మంటలను చల్లారిచారు. అప్పటికే ఇంట్లో ఉన్న 20వేల రూపాయల నగదు తో పాటు, బట్టలు, బియ్యం, నిత్యవసర సరుకులు కాలిపోయాయి అని బాధితులు తెలిపారు. ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని వంటనే పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని గ్రామస్తులు కోరారు.

## వాహనాల వేలం 13కు వాయిదా

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*

గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 12న నిర్వహించ తలపెట్టిన వాహనాల బహిరంగ వేలం ప్రక్రియను కొన్ని అనివార్య కారణాల వల్ల ఈనెల 13కు వాయిదా వేసినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ముందుగా ప్రకటించిన విధంగా పేర్కొన్న అన్ని వాహనాలకు వేలం ఉంటుందని, నిబంధనలు యదావిధిగా ఉంటాయని తెలిపారు. వేలంలో పాల్గొన దలచిన వారు ఈ మార్పును గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## వాహనాల వేలం 13కు వాయిదా

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*



గూడూరు ఎక్సైజ్ కార్యాలయంలో ఈనెల 12న నిర్వహించ తలపెట్టిన వాహనాల బహిరంగ వేలం ప్రక్రియను కొన్ని అనివార్య కారణాల వల్ల ఈనెల 13కు వాయిదా వేసినట్లు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపారు. ముందుగా ప్రకటించిన విధంగా పేర్కొన్న అన్ని వాహనాలకు వేలం ఉంటుందని, నిబంధనలు యదావిధిగా ఉంటాయని తెలిపారు. వేలంలో పాల్గొన దలచిన వారు ఈ మార్పును గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## సైబర్ మోసాల పట్ల జాగ్రత్త వహించాలి

### - సిఐ చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 11 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ సర్కిల్ పరిధిలో ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండి జాగ్రత్త పడాలని సిఐ చరమందరాజు అన్నారు. మంగళవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు, ఇతర ఫోన్లకు వచ్చే మోసపూరిత కాల్ ్, లింక్‌లను, మెసేజ్‌లకు సమాధానం ఇవ్వవద్దని తెలిపారు. సైబర్ మోసంచేసే కేటుగాళ్లు గ్రామీణ ప్రాంత ప్రజలను, ఉద్యోగులను, వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని బ్యాంక్, పోలీస్, ప్రభుత్వ అధికారులమంటూ మోసం చేస్తూ ఫోన్‌కు వచ్చిన ఓటిపి చెప్పాలని కోరతారని అలాంటివి అసలే నమ్మవద్దన్నారు. బ్యాంక్ అధికారులమని చెపితే బ్యాంకుకు వస్తామని సమాధానమిచ్చి ఫోన్ కట్ చేయాలని తెలిపారు. ఇటీవల హుజూర్‌నగర్‌లో ఏఎస్ఐ, కానిస్టేబుల్, బ్యాంక్ మేనేజర్ల పేరుతో ఆన్‌లైన్‌లో డబ్బులు మోసపూరిత మాటలతో ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారని తెలిపారు. అంతేగాకుండా మనం ఆర్డర్ ఇవ్వకుండా మీకు పార్సిల్, లేదా గిఫ్ట్ వచ్చిందని చెప్పే మాటలు, పంపే లింక్‌లు, క్యూఆర్ కోడ్‌లు నమ్మవద్దన్నారు. వారు చెప్పిన మాటలు విన్నా, ఫోన్‌లో వచ్చిన లింక్‌లు, క్యూఆర్ కోడ్‌లు ఓపెన్ చేసినా ఫోన్‌లో ఉన్న బ్యాంక్ ఖాతాల వివరాలను హ్యాక్ చేసి ఆన్‌లైన్‌లో మొత్తం డబ్బు లను దోచుకుంటారని అలాగే ఏటిఎం, క్రెడిట్ కార్డ్ బ్లాక్ అయిందని వచ్చే కాల్స్ నమ్మవద్దని హెచ్చరిస్తూ అలాంటి ఏదైనా సమస్యవస్తే సంబంధిత బ్యాంక్‌కు వెళ్లి నిర్ధారణ చే సుకోవాలన్నారు. హుజూర్‌నగర్ సర్కిల్‌లో ఇప్పటి వరకు ఇలాంటి 51 కేసులు నమోదయ్యాయని, ఇ oదులో బాధితులు రూ.96 లక్షలు కోల్పోవడం జరిగిం దన్నారు. ఆన్‌లైన్ మోసాలు జరి గితే వెంటనే సైబర్ క్రైమ్ 1930 నెంబర్‌కు కాల్ చేసి సహకారం పొందాలని లేదా సమీప పోలీస్‌స్టేషన్‌ను వెంటనే సంప్రదించాలని ఇలా వెంటనే స్పందించి తెలిపితే పోయిన డబ్బులు తిరిగి పొందే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ విషయంలో ప్రజలను చైతన్యపరచాలని ఆయన కోరారు.

## నాణ్యమైన విత్తనాలు,ఎరువులు విక్రయించాలి

### -సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి

*మిర్యాలగూడ, జూన్ 11 ప్రభాతవార్త*



విత్తన దుకాణాదారులు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు విక్రయించాలని మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు పోరెడ్డి నాగమణి అన్నారు.పట్టణంలోని విత్తన దుకాణాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లో ఉన్న స్టాక్ రికార్డులు, విత్తన ప్యాకెట్ల లేబుళ్లను ఆమె పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలు పక్కాగా రికార్డు నమోదు చేయాలని వ్యాపారస్తులకు సూచించారు. విత్తన ధరలుస్టాక్ వివరాలు దుకాణం ఎదుట స్టాక్ బోర్డుపై ప్రదర్శించాలన్నారు. ఎవరైనా నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ ఉన్న దుకాణాలలో మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని, రసీదును తప్పని సరిగా తీసుకోవాలన్నారు.పంటకాలం పూర్తయ్యే వరకు రైతులు విత్తన ప్యాకెట్ల రశీదును భద్రపర్చుకోవాలని కోరారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారిణి గుర్రం సరితలున్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

*మిర్యాలగూడ, జూన్ 11 ప్రభాతవార్త*

కళ్యాణలక్ష్మి షాదిముబారక్ పథకాలకు అర్హులైన లబ్దిదారులకు మంజూరైన చెక్కులను మంగళవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) చేతులమీదుగా పంపిణీ చేశారు. గత ప్రభుత్వ హయంలో చెక్కులు మంజూరైనప్పటికీ ఎన్నికల కోడ్ కారణంగా పంపిణీనిలిపివేయగా తహశీల్దార్ హరిబాబు అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చేతులమీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, అర్‌బిఐ ఠాగూర్ రామకృష్ణ, సత్యనారాయణ, కౌన్సిలర్లు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద సైదులు, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉపాధ్యాయుడు మృతి

*గూడూరు, జూన్ 11, ప్రభాతవార్త*



గూడూరు శివారు వడ్డెరగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు శివరాత్రి సాయిలు (80) మంగళవారం రాత్రి మృతి చెందాడు. గూడూరు పాఠశాలలో అనేక సంవత్సరాలు గణిత ఉపాధ్యాయుడిగా తన సేవలందించిన సాయిలు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధిగా కూడా తన ప్రస్థానం కొనసాగించారు. కాగా కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుత ున్న సాయిలు మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో వడ్డెరగూడెంలో విశాదం చోటు చేసుకుంది. విశ్రాంత ఉపాధ్యాయుడు సాయిలు మృతి పట్ల రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు తమ సంతాపం తెలిపారు.

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

### ములుగు బిఆర్ఎస్‌పై చర్చించిన జంపన్న నాయక్

### బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని హామీ

*ములుగు, జూన్ 11, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ మంగళవారం మర్యాదపూర్వకంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. భూక్య జంపన్న నాయక్ ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల గురించి ఆయనకు వివరించారు. రాబోయే రోజుల్లో ములుగు జిల్లా లో బిఆర్ఎస్ పార్టీ పటిష్టం కోసం తగు సూచనలు, సలహాలు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్, వీరబోయిన మహేష్ గౌడ్, గుండారపు రాజు, అవునూరి వేణు, బుద్ధి సుమన్, గణేష్, నాగార్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కబ్జాకు గురవుతున్న ధర్మారావుపేట చెరువును అధికారులు కాపాడాలి

-చెరువు భూమిని వ్యవసాయ భూమిగా మారుస్తున్న ఏ దళాలు

-ఎకరాన 30 వేలు ఇస్తే సింగరేణి కింద పోతుందని హామీ

-చెరువు భూమిని కాపాడాలంటూ గ్రామస్తుల వేడుకోలు



*గణపురం, జూన్ 11, ప్రభాతవార్త*

మండలంలోని ధర్మారావుపేటలోని ఊర చెరువు ను కొంతమంది కబ్జాదారులు వ్యవసాయ భూమిగా మార్చి కబ్జాకు పాల్పడుతున్నారని ధర్మారావుపేట గ్రామస్తులు మంగళవారం ఆరోపించారు. గత 20 సంవత్సరాలుగా అధికారులకు ప్రభుత్వ పాలకులకు గ్రామ చెరువును కాపాడాలని చెప్పినప్పటికి ఎలాంటి స్పందన చూపించకపోవడంతో ప్రతి ఏటా కొంత చెరువు శిఖం భూమిని వ్యవసాయ భూమిగా మారుస్తూ చెరువు విస్తీర్ణాన్ని కబ్జా చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే దాదాపు 30 ఎకరాల చెరువు శిఖం కబ్జాకు గురైందని రైతులు, ధర్మారావుపేట గ్రామస్తులు మంగళవారం చెరువును సందర్శించి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... ధర్మారావుపేట చెరువు శిఖం భూములను వ్యవసాయ భూములుగా మార్చి సింగరేణి అధికారులకు వ్యవసాయ భూమిగా రికార్డ్ లో ఎక్కిస్తూ కబ్జాదారులు డబ్బులు తీసుకుంటున్నారని తెలిపారు. రైతులే తమ భూములను తీసుకోవాలని కొంతమంది అధికారులకు ఎకరానికి 30 వేల రూపాయలు ఇచ్చి సర్వే చేయించి కబ్జాకు పాల్గొన్నారు. కొంతమంది దళారులు చెరువు భూమిగా మరి కొంతమంది దళారులు చెరువు భూమిని అధికారుల చుట్టూ తిరుగుతున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా స్థానిక రెవెన్యూ అధికారులు స్పందించి ఊర చెరువు కబ్జాకు గురి కాకుండా పాల్పడిలా చర్యలు తీసుకొని, చెరువు విస్తీర్ణాన్ని సర్వే చేసి బౌండరీలు నిర్వహించి చెరువుని కాపాడాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ల స్వామి, బాపని రాజయ్య, పాలకుర్తి సుభాష్, బెనికి రాజు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# వార్త కథనానికి స్పందన

-ఎక్స్‌రే ఫిలిమ్స్ సరఫరా..

-రోగులకు అందుబాటులోకి సేవలు

*మల్హర్‌రావు, జూన్ 11, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "నిరుపయోగంగా ఎక్స్రే మిషన్" అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి జిల్లా అధికారులు స్పందించి వెంటనే ఎక్స్ రే మిషన్‌కు అవసరమైన ఫిలిమ్స్ సరఫరా చేయడం జరిగింది. దీంతో మంగళవారం ఆరోగ్య కేంద్రంలో ఎక్స్ రే సేవలు అందుబాటులోకి వచ్చాయని ఇట్టి సేవలను ప్రజలు వినియోగించుకోగలరని మండల వైద్యాధికారి డాక్టర్ రాజు మరియు టెక్నీషియన్ ప్రసాద్ తెలిపారు. అదేవిధంగా ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యలు తీర్చిన వార్త కు మండల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మూడు దశాబ్దాల తర్వాత కలిసిన స్నేహబంధం

-అలనాటి తరగతిగది ముచ్చట్లతో మురిసిన బాల్య స్నేహితులు

*మల్హర్‌రావు, జూన్ 11, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో 1993–94 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత చదివిన బడిని, చదువు నేర్పిన గురువులను కలిసి మురిసి పోయారు. అలనాటి తరగతి గదిలో జరిగినా అనేక సంఘటనలు గుర్తు తెచ్చుకొని సంబరపడ్డారు. తమకు చదువు నేర్పిన గురువులను సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. జీవితంలో ఎంత ఎదిగినా ఎక్కడ ఉన్నా చిన్ననాటి స్నేహం, బాల్య స్మృతులు చాలా గొప్పవని భావోద్వేగానికి లోనయ్యారు. ఇంత చక్కటి కార్యక్రమానికి ముందు నడిచి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బొంతల రాజ్యలు, పైడాకుల సంపత్, కుంట సదానందం, వేముల సదానందం మరియు ఇతర మిత్రులకు సహజ మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఎంపీడీవో శ్యాంసుందర్ హాజరయ్యారు.

# జాతీయ కళారత్న అవార్డును అందుకున్న గడ్డం కనుకయ్య

*రేగొండ, జూన్ 11, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం కోనరావుపేట గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం కనుకయ్య కళారత్న నేషనల్ అవార్డు అందుకున్నారు. గడ్డం కనుకయ్య యక్షగాన కళా రంగంలో 30 సంవత్సరాలుగా కళా ప్రదర్శనలు చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రదర్శనలు ఇస్తున్నారు. కళారంగంలో విశేషమైన కృషి చేసినందుకు గాను గడ్డం కనుకయ్య ను మహారాష్ట్ర బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, అక్కడి ఎమ్మెల్యే, రవీంద్ర దండేకర్ చేతుల మీదుగా కళారత్న నేషనల్ అవార్డును గడ్డం కనకయ్యకు అవార్డు రావడం పట్ల స్థానిక సింధు యక్షగాన కళాకారులు సంతోషం వ్యక్తం చేశారు.

# కళారత్న అవార్డును అందుకున్న మిడిదొడ్ల రాజు

*కాటారం, జూన్ 11, ప్రభాతవార్త*



బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ కళారత్న అవార్డును మిడిదొడ్ల రాజు అందుకున్నారు. మహారాష్ట్ర లోని పూణే పట్టణంలో జరిగిన బహుజన సాహితీ నేషనల్ అవార్డ్స్ ప్రధానోత్సవంలో సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మిడిదొడ్ల రాజుకి జాతీయ కళా రత్న అవార్డు అందుకున్నట్లు తెలిపారు. రాజు తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో, సకల జనుల సమ్మెలో ధూమ్ దాములలో తనదైన శైలిలో తెలంగాణ ఏర్పాటు కోసం ఆట పాట మాటలతో ఉద్యమానికి తోడ్పడినట్లు తెలిపారు. అదేవిధంగా సమాజ రుగ్మతలపైన, మూఢనమ్మకాల పైన తనదైన శైలిలో పాటల ద్వారా, మాటల ద్వారా ప్రజలలో నిత్యం చైతన్యాన్ని రగిలించడం కోసం పాటుపడుతుండడం వీటన్నిటి ఆధారంగా రాజుకి జాతీయ బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా కళారత్న అవార్డు జహుకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజును పలువురు అభినందించారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో టాయిలెట్ బ్లాక్ శంకుస్థాపన

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని బాలికోన్నత పాఠశాల నందు రోటరీ క్లబ్ అధ్యక్షురాలు మహాలక్ష్మి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ భద్రాచలం లేక్ డిస్ట్రిక్ట్ మెయినాబాద్ సంయుక్తంగా నిర్మిస్తున్న టాయిలెట్ బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ మల్లాది వాసుదేవ్ మాట్లాడుతూ .. ఏజెన్సీ ప్రాంతంలో అనేకమంది కార్యక్రమాలు నిర్వహిస్తుందని, దీనిలో భాగంగా రూ.8లక్షలతో ఈ టాయిలెట్ బ్లాక్ నిర్మించడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ, ప్రోగ్రాం చైర్మన్ మునికేశవ్, కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి విద్యాసాగర్, మాజీ అధ్యక్షులు యశోద రాంబాబు, బ్రహ్మారెడ్డి, జకరయ్య, నాగేశ్వరరావు, వసంతరావు, ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలాజీ, అజీమ్, భద్రం, వంద వాసు, వరలక్ష్మి, విక్టోరియా, సీతారామరాజు, చలపతి, హర్షద్, బిల్డర్ ఆంజనేయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు వాహనాలు ఇచ్చి శిక్షకు గురికావద్దు

-ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే డ్రైవింగ్ చేసిన వ్యక్తితో పాటు వాహన యజమాని సైతం న్యాయస్థానం ఎదుట హాజరు పరచడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. గతంలో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పోలీసు వారికి పట్టుబడితే జరిమానా వేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడం జరిగిందని తెలిపారు. ఇక నుంచి డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల వాహనాలు సీజ్ చేసి వారితో పాటు వాహన యజమానిని న్యాయస్థానంలో హాజరు పరచడం జరుగుతుందని, తద్వారా న్యాయస్థానం శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంటుందని అన్నారు. కాబట్టి ఇక నుంచైనా తల్లిదండ్రులు మైనర్‌లకు వాహనం ఇవ్వకూడదని ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# రూ.6లక్షల విలువ గల అక్రమ కలప పట్టివేత

*చర్ల, ప్రభాతవార్త ::*

చర్ల మండలంలోని వద్దిపేట నార్త్ బీట్ నుంచి ఖమ్మంకు టిప్పర్‌లో తరలిస్తున్న టేకు కలపను ఫారెస్టు అధికారులు పట్టుకున్నారు. వద్దిపేట నుంచి టిప్పర్‌లో కలప రవాణా అవుతుందని సమాచారం అందుకున్న రేంజర్ ఉపేంద్ర సిబ్బందిని అప్రమత్తం చేశారు. టిప్పర్ చర్ల చేరుకున్న క్రమంలో తనిఖీ చేయగా టేకు దిమ్మలు కనిపించడంతో వాటిని స్వాధీనం చేసుకుని టిప్పర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పట్టుకున్న కలప విలువ రూ.6లక్షలు ఉంటుందని రేంజర్ ఉపేంద్ర తెలిపారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

-భారీ నష్టంతో రైతు కన్నీటి పర్యంతం

*మల్హర్‌రావు, జూన్ 11, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దతుండ్ల గ్రామపంచాయితీ పరిధిలో గల కిషన్‌రావు పల్లి గ్రామానికి చెందిన బియ్యని రాములు అనే రైతు ఎద్దు మంగళవారం ఉదయం వ్యవసాయ అవసరాల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫారం కు తగిలి చనిపోవడం జరిగిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. చనిపోయిన ఎద్దు విలువ 80000 రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకొని తనకు న్యాయం చేయాలని రైతు రాములు వేడుకున్నాడు.

# రైతులు మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*



రైతులు మేలైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని సాగు పద్దతలును ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా తెలుసుకోవాలని నూతన పద్దతుల పంట సాగు చెయ్యాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ రైతులను కోరారు. మంగళవారం పలివేల్పుల గ్రా.హనుమకొండ మండలంలో గల రైతు వేదిక నుండి మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమం ఉద్దేశాలు క్షేత్రస్థాయిలో రైతుల అనుభవాలను ప్రత్యక్షంగా హాజరు అయిన రైతులను వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారిగా అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు ఇవ్వాలని సూచించారు. రైతు నేస్తం దృష్ట్యా శ్రావణ మాధ్యమంలో హైదరాబాద్ నుండి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ నుండి శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ కమీషనరేట్ నుండి సంచాలకులు గోపి, వరంగల్ వ్యవసాయ పరిశోధన స్థానం నుండి శాస్త్రవేత్తలైన ప్రశాంత్ హాజరయ్యారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో అధిక సాంద్రతతో పత్తి పంట సాగు గూర్చి, శాస్త్రవేత్తలు సలహాలు అందిస్తూ అనుభవిజ్ఞులైన రైతులతో నేరుగా ఇతర రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ పద్దతి ద్వారా ఎకరానికి 50వేల నుండి 60వేల మొక్కలు సాగు చేసినట్లయితే అధికంగా దిగుబడు లు సాధించవచ్చన్నారు. సేంద్రీయ వ్యవసాయంపై పద్మశ్రీ. చింతల వెంకట్‌రెడ్డి తమ అనుభవాలను రైతులకు నేరుగా వివరిస్తూ చీడ పీడలను తట్టుకునే పలు రకాల ద్రవణాల గూర్చి వివరించారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు సరైన విత్తనాలను కొనుగోలు చెయ్యాలని అన్ని రకాల విత్తనాలు మార్కెట్లో లైసెన్స్ కలిగి డీలర్ల వద్ద ఉన్నాయని, విత్తన కొరత లేదని పత్తి పండించే రైతులు అధిక సాంద్రతల ద్వారా సాగు చెయ్యాలని అన్నారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్‌సింగ్, మండల వ్యవసాయశాఖ అధికారులు, వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

గర్భస్థ పిండ లింగనార్ధరణ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పీ.ప్రావిణ్య అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోపియట్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి బి.వి.నిర్మలా గీతాంబతో కలిసి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి స్కానింగ్ సెంటర్‌ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీ చేసి ఫోటోలు కూడా తీయాలని, సంబంధిత ఫారంలు తప్పనిసరిగా చెక్ చేయాలని, అనుమానం ఉన్న స్కానింగ్ సెంటర్లను గుర్తించి వాటిపై రహస్య ఆపరేషన్లు నిర్వహించి లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ఆదేశించారు. యుక్త బయసులో ఉన్న యువతకు గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. యుక్త వయసులో వచ్చే మార్పులపై అన్ని కళాశాలల్లో యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. భృణ హత్యలకు నివారించి,జిల్లాలో బాలికల నిష్పత్తి పెరిగేటట్లు చూడాలని కోరారు. ఈ సమావేశంలో డిసిపి రవి, డిప్యూటి డిఎంహెచ్‌వో ప్రకాష్, ప్రాజెక్టు అధికారి పద్మశ్రీ, మాస్ మీడియా అధికారి అనిల్, ఏసీపీ కిరణ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ బాబురావు, అభ్యుద సేవా సమితి అధ్యక్షురాలు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## నిరాహార దీక్షను జయప్రదం చేయండి

**-టీజీఎస్ఆర్‌టిసి బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్**

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

నేడు ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన ఒక్కరోజు నిరాహార దీక్షను జయప్రదం చేయాలంటూ ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నిరాహార దీక్షను తలపెట్టినట్లు తెలిపారు. కాబట్టి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుంచి యూనియన్లకు అతీతంగా ఇందిరా పార్క్ వద్దకు వేలాదిగా తరలి వచ్చి ఈ నిరాహార దీక్షను జయప్రదం చేయవలసిందిగా సుద్దాల సురేష్ ఆర్టీసీ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ క్రింది ప్రధాన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ వేగవంతం చేయాలి అపాయింటేడ్ డేటు ప్రకటించాలన్నారు. ఆర్టీసీలో సస్పెండ్ రిమూవల్ అయ్యి ఆపిల్లో ఉన్న భార్య వెంటనే విధుల్లోకి తీసుకోవాలి. ఆర్టీసీలో రిటైర్మెంట్ అయినటువంటి కార్మికులకు అందరికీ వెంటనే బకాయిలు చెల్లించాలి. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీకి సంబంధించిన మేనిఫెస్టోలో పెట్టినటువంటి అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలి. 2017కు సంబంధించిన పే స్కేల్‌కు సంబంధించిన అరియర్స్ వెంటనే చెల్లించాలి మరియు అలవెన్స్‌స్ కూడా వెంటనే పెంచాలి. మహిళలపై అధికారుల వేధింపులు ఆపాలి మహాలక్ష్మి పథకం వల్ల కండక్టర్లకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. కాబట్టి ఆధార్ కార్డులాగా ఆర్టీసీ మహాలక్ష్మిపథకం ఐడి కార్డ్స్ అందరికీ ఇంప్లిమెంట్ చేయాలన్నారు.

## టీజీఎస్ఆర్‌టిసిలో ఒక్కో రీజియన్‌లో ఒక్కో రకమైన జీతాల వ్యత్యాసం

**-ఔట్సోర్సింగ్ కార్మికుల ఆవేదన**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

టిఎస్ఆర్‌టిలో పనిచేస్తున్న ట్రాఫిక్ గైడ్లుకు రీజియన్ ఒక్కో రకమైన జీతం ఇస్తున్నారు. అంటూ ఔట్సోర్సింగ్ ట్రాఫిక్ గైడ్ల ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆర్టీసిలో రిటైర్మెంట్ అయిన డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, ఆఫీస్ స్టాఫ్ తక్కువ జీతభత్యాలతో ఉద్యోగ విరమణ చేపట్టడం వలన గత్యంతరం లేని పరిస్థితిలో రాష్ట్రంలోని వివిధ డిపోలలో కంట్రోలర్లుగా ఔట్సోరింగ్ విధానంపై ఆర్టీసిలో రిక్రూట్మెంట్ అవుతున్నారు. అయితే వారికి ఒక్కొక్క రిజియన్‌లో ఒక్కో రకమైన వేతనం ఇస్తున్నారని ప్రభాతవార్తకు తెలియజేశారు. కరీంనగర్ రీజియన్‌లో సుమారు 12000 వరకు ఇస్తుండగా, ఖమ్మం రీజియన్‌లో 11600 ఇస్తున్నారని, కానీ వరంగల్ రీజియన్‌లో మాత్రం కేవలం 10600 మత్రమే ఇస్తున్నారని ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ జిల్లాలో ట్రాఫిక్ గైడ్ సుమారు 100 నుండి 150 వరకు ఉండవచ్చునని తెలుస్తుంది. వీరందరికి వరంగల్ రీజన్‌లో ఎనిమిది గంటలు బస్టాండ్‌లలో ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ గౌడ్స్‌గా పనిచేసినందుకు 10600 మాత్రమే ఇస్తున్నట్లు వారు ప్రభాతవార్త తెలియజేశారు. ఈ విధ:గా ఈ రిజియన్‌లో మాక్కు తక్కువ జీతం ఇస్తున్నారని వాపోయారు. అంతేకాకుండా ఆర్టీసిలో సూపర్‌వైజర్లుగా రిటైర్ అయిన వారికి ట్రాఫిక్ సూపరవ్వైజర్‌గా రిక్రూట్మెంట్ చేసుకొని వారికి 15000 జీతం ఇస్తున్నారని అన్నారు. వారు చేసే పని మేము చేసే పని ఒకటేనని, జీతంలో మాత్రం వ్యత్యాసం ఉందని, కాబట్టి మాకు ఎందుకు ఈ వత్యాసం అంటున్నారు. ఒకే పనికి వివిధ రకాల జీతాలు ఇస్తున్నారని కాబట్టి అందరికీ ఒకే విధమైన జీతాలు ఉండేలా ప్రభుత్వంపై అధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు ప్రభాతవార్త ద్వారా ప్రభుత్వాన్ని పై అధికారులను కోరుతున్నారు. వెంటనే ప్రభుత్వం పై అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వరంగల్ రీజియన్ అవుట్సోర్సింగ్ ట్రాఫిక్ గైడ్స్ కోరుతున్నారు.

## హెల్త్ కిట్ల పంపిణీ

*ప్రభాతవార్త-సుబేదారి:*

హనుమకొండ డిఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఆర్‌బిఎస్‌కే మొబైల్ టీమ్స్‌కు పిల్లలని పరీక్షించే కిట్లు మంగళవారం పంపిణీ చేశారు. అలాగే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమము విజయవంతం చేయుటకు జిల్లా పీహెచ్సీ వైద్యాధికారులకు, పల్లె దావఖాన వైద్యాధికారులకు, ఏఎన్ఎంలకు, ఆశాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.






## మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులకు వెంటనే బకాయి మెస్ బిల్లులు చెల్లించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నా పిలుపులో భాగంగా మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజనం వంట కార్మికుల పెండింగ్ మెస్ బిల్లులను పెంచిన వేతనాలు చెల్లించాలని హనుమకొండ జిల్లాలోని వంట కార్మికులు, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఏఐటియుసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మల రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వంట కార్మికులకు చెల్లించవలసిన పెండింగ్ మెస్ బిల్లులను అదేవిధంగా పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా వంట కార్మికులకు పదివేల రూపాయలు నెల వేతనంగా పెంచి ఇస్తామని హామి ఇవ్వడం జరిగిందని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెంచిన వేతనాన్ని అమలు చేయాలని అదేవిధంగా వయసు పైబడిన కార్మికులకు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్‌ల క్రింద ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పజెప్పరాదని వంట కార్మికులందరికి నాలుగో తరగతి ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించాలని కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారి సమస్యలన్నీ పరిష్కరించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు గడ్డం లలిత, వర్కింగ్ ప్రెసిడెంట్ జనుగాని లక్ష్మి, ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, ఇల్లందుల రాములు, రమా, రజిత, మధ్యాహ్నం భోజన కార్మికులు పాల్గొన్నారు.

## ఎయిడ్‌బాధితులకు అన్ని రకాల సేవలు అందించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా ఎయిడ్స్ నిర్మూలన, నియంత్రణ కమిటీ సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ సెక్స్ వర్కర్లకు, ఎయిడ్స్ బాధితులకు అందిస్తున్న డ్రై రేషన్ పంపిణి చేస్తున్న తరుణంలో రవాణా చార్జీల సమస్య పరిష్కరించారు. ప్రభుత్వ టీబీ ఆసుపత్రులలో సంపూర్ణ, సురక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే సామాజిక భద్రత పథకం ద్వారా వారికి కుట్టు మిషన్లు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవి పరీక్షలు, వైద్యంపై ప్రతి మూడు నెలల ప్రగతిని సమీక్షించి, బాధితులకు అన్ని రకాల సహాయం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.సాంబశివరావు, ఎయిడ్స్ అదరపు డిఎంహెచ్‌వో డా.మధన్‌మోహన్, టీబీ నియంత్రణ అధికారి డా.హిమబిందు, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, సంబంధిత అధికారులు, వివిధ స్వచ్చంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్కు వద్ద జరిగే బహుజన ఆర్టీసి వర్కర్స్ యూనియన్ నిరాహార దీక్షకు మద్దతు

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ఆర్టీసి బహుజన వర్కర్స్ యూనియన్ ఒక్క రోజు నిరాహార దీక్షకు మా మద్దతు తెలుపుతున్నామని తెలంగాణ ఆర్టీసి ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక చైర్మన్ గోధుమలు కుమారస్వామి ఒక ప్రకటణలో తెలియజేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా విలీన అపాయింటెడ్ డేను వెంటనే ప్రకటించాలని కార్మికులు రావలసిన బకాయిల డబ్బులను వెంటనే ఇవ్వాలని, వెల్ఫేర్ కమిటీలను రద్దు చేసి యూనియన్లను అనుమతించాలని, ఉద్యోగుల నుంచి తొలగించిన సుమారు 1872 మంది ఉద్యోగులను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడానికి ప్రభుత్వం చొరవ చూపాలని గోదాముల కుమారస్వామి ప్రభుత్వానికి ఒక ప్రకటనలో తెలియజేశారు.

ములుగు వార్త

# నులి పురుగులను నిర్మూలిద్దాం పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుదాం



అమ్మ ఆదర్శ పాఠశాల పనులు గడువులోగ పూర్తి చేయాలి
ములుగు అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ
ములుగు జిల్లా వైద్యాధికారి డా. అల్లెం అప్పయ్య
ములుగు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. రణధీర్

*ములుగు, జూన్ 11, ప్రభాతవార్త :*
అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ములుగు అడిషనల్ కలెక్టర్ పి. శ్రీజ అన్నారు. జిల్లాలోని తాడ్వాయి మండలంలోని కామారం, పీటీ రెడ్డి గూడెం గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమంలో విద్యార్థులను నమోదు చేయాలని ఆమె సూచించారు. ఆమె వెంట ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, మండల స్పెషలాఫీసర్ డా. అల్లెం అప్పయ్య, సమగ్ర శిక్షా అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా ములుగు జిల్లా కేంద్రంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశంతో జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ లో జిల్లా రెవెన్యూ ఆఫీసర్, జిల్లా పంచాయతీ ఆఫీసర్, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, మైనార్టీ సెల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీజ మాట్లాడుతూ ఈ నెల 20 వ తేదీన నులి పురుగుల నిర్మూలన గురించి చర్యలు తీసుకోవాలని, నులి పురుగుల వలన పిల్లల్లో రక్త హీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవుట, బలహీనత, విరేచనాలు, కడుపునొప్పి, బరువు తగ్గడం వంటి దుష్ప్రభావాలు ఉంటాయని అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్ డా. రణధీర్ మాట్లాడుతూ అల్బెండజోల్ 400 ఎంజీ మాత్ర ఒకటి రెండు సంవత్సరముల వయస్సు నుండి పిల్లలకు సగం మాత్ర రెండు చెంచాల మధ్య సగం మాత్రమే పొడిచేసి నీరు కలిపి తాగించాలని, రెండు నుండి మూడు సంవత్సరముల వయస్సు కలిగిన పిల్లలకు పూర్తి మాత్ర అల్బెండజోల్ రెండు చెంచాల మధ్య మాత్రను పొడిచేసి కొద్దిగా నీరు కలిపి తాగించాలని తెలిపారు. 3 నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు అల్బెండజోల్ పూర్తి మాత్రవేసి నీరు త్రాగించాలని అన్నారు. ములుగు జిల్లాలో మొత్తం 611 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయని, ఒకటి నుండి ఐదు సంవత్సరాల పిల్లలు 13,349 మంది ఉన్నారని, ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు కలిగి వారు 73,544 మంది ఉన్నారని వీరందరికీ అల్బెండజోల్ వేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ఆధ్వర్యంలో జిల్లాలోని వైద్యాధికారులకు ఎంఎల్‌హెచ్‌పి లకు ఆర్బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్లకు, సూపర్ వైజర్లకు ఓరియంటేషన్ శిక్షణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్రీకాంత్, డెమో తిరుపతయ్య, సిహెచ్ఓ సంపత్ రావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాపై పోలీసుల చర్యలు అభినందనీయం

ఓవర్ లోడ్‌తో రోడ్లు ధ్వంసం, నిత్యం
ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్న వైనం
బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ
నాయకులు భూక్య జంపన్న నాయక్



*ములుగు, జూన్ 11, ప్రభాతవార్త :*
ములుగు జిల్లాలో ఇసుక మాఫియా పోలీసులు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ గోదావరి వెంట ఏర్పాటు చేసిన ఇసుక క్వారీల్లో అనేక లోపభూయిష్టంగా పనులు జరుగుతున్నాయి. ఇసుక తవ్వకాలు, తరలింపులో నిబంధనలు పాటించక వారి ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని అన్నారు. లారీల్లో ఇసుకను ఓవర్ లోడ్‌తో తరలించడం తో ఓవర్ వేయిట్‌కు బీటీ రోడ్లు ధ్వంసమవుతున్నాయని తెలిపారు. ఇసుక తరలింపుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన నిబంధనలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్న ఇసుక మాఫియా పై చర్యల నిమిత్తం ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని జంపన్న పేర్కొన్నారు. ఇసుక లారీల ఇష్టానుసారంగా మితి మీరినా వేగంతో వెళ్లడం తో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయని ఆయన ఆవేదన చెందారు. గత మూడు రోజులుగా ఏటూరునాగారం, వెంకటాపురం, పేరూరు, వాజేడు, తాడ్వాయి, పస్రా, ములుగు ఎస్సైలు రాత్రిపూట స్పెషల్ డ్రైవ్ చేపట్టి పోలీసు సిబ్బందితో ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీలను, విత్ అవుట్ వే బిల్లులతో ఇసుక తరలిస్తున్న లారీలను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేయడం అభినందనీయమని జంపన్న నాయక్ తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి



*బీబీనగర్, జూన్ 11 ప్రభాతవార్త*
ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం కల్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరు అయిన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ మూలంగా ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కొంత ఆలస్యం జరిగిందన్నారు. కోడ్ ముగిసిందని, ఇక ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. అసంపూర్తిగా మిగిలి పోయిన రోడ్లు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. మూసీ బ్రిడ్జిని పరిశీలించడం జరిగిందని, నూతన బ్రిడ్జి పూర్తి అయ్యే లోపు పాత బ్రిడ్జికి మరమ్మతులు చేపడతామన్నారు. బీబీనగర్ చెరువు అలుగు మరమ్మతులు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. అధికారులతో పరిశీలించి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. అదే విధంగా నియోజవకర్గంలోని పలు కాలువలకు మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. గుర్రపు డెక్క ఆకులతో కాలువలకు ఇబ్బంది కలుగుతుందని, వాటిని తొలగింపు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఒ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిలు పంజాల రామాంజనేయులు, గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎండి.అక్బర్, పోట్రోళ్ల శ్యామ్‌గౌడ్, పంజాల పెంటయ్యగౌడ్, సందిగారి బస్వయ్య, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, నాయకులు తదితరులున్నారు.

## తెలంగాణం ఎడిటర్‌పై కేసు నమోదు చేయాలి


ఎస్ఐకి వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు
*ఏటూర్‌నాగారం, జూన్ 11, ప్రభాతవార్త:*




తెలంగాణం ఎడిటర్‌పై కేసు నమోదు చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఐ కృష్ణ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ఇసుక బుక్కుతున్న నేతలు అంటూ మంత్రి సీతక్కపై అసత్య కథనాలు ప్రచురిస్తూ, జర్నలిస్టు ముసుగులో అసత్య ప్రచారాలకు పాల్పడుతున్న తెలంగాణం ఎడిటర్ చలమల శంకర్‌పై కేసు నమోదు చేసి చట్ట రిత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌష్ పాషా, మాజీ సర్పంచ్ చేల వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఘన సన్మానము

*బీబీనగర్, జూన్ 11 ప్రభాతవార్త*



నల్లగొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, రావర్తి రామకృష్ణ, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, తురుమిళ్ల కృష్ణారెడ్డి, బెండె ప్రవీణ్, ఎలుగల నరేందర్, బింగి చంద్రశేఖర్, సాయి తదితరులున్నారు.


## డయాలసిస్ బాధితులకు ఆర్థిక సహాయం అందజేత

*బీబీనగర్, జూన్ 11 ప్రభాతవార్త*
బీబీనగర్ మండల కేంద్రంలోని రంగాపురంకు చెందిన కావలి నర్సింహా కుమారుడు కావలి ప్రవీణ్‌కు అనారోగ్య కారణాలతో కిడ్నీలు చెడిపోయాయి. రోజు విడిచి రోజు డయాలసిస్ చేయించుకోవాల్సిన తరుణంలో ఆ కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ విషయంపై పింగల్ అన్న సేవాదళ్ ఉపాధ్యక్షులు తుమ్మల నర్సింహారెడ్డి దృష్టికి రాగా సేవాదళ్ ఆధ్వర్యంలో సమకూర్చిన రూ.20 వేల నగదును మంగళవారం పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్య క్షులు కాసుల రఘునందన్‌గౌడ్, అధ్యక్షులు ఎండి.మోయిన్, ప్రధాన కార్యదర్శి ఎలుగల నరేందర్, సభ్యులు తంగళ్లపల్లి రవి, కాసుల అజయ్‌కుమార్‌లు అందజేశారు.

# కాసుల మేటలు...!

మొదటి పేజీ తరువాయి

మంగపేట మండలంలో పట్టా భూములలో ఇసుక మేటలు తొలగింపునకు అనుమతులు పొందిన పొదుమూరు(పట్టా ల్యాండ్ ఇసుక క్వారీ), కత్తిగూడెం(పట్టా ల్యాండ్ ఇసుక క్వారీ), చుంచుపల్లిలో ఉన్న గిరిజన సొసైటీ క్వారిలు -3,4,5, రాజుపేట గిరిజన సొసైటీ ఇసుక క్వారీ, కత్తిగూడెం గిరిజన సొసైటీ ఇసుక క్వారీలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా టీఎస్ఎండీసీ పీవో తారక్‌నాథ్‌రెడ్డిని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్.జీ పలు కోణాల్లో విచారణ చేసినట్టుసమాచారం. గిరిజన ఇసుక క్వారీ సొసైటీలలో ఇసుకను ఎలా గోదావరి ఒడ్డున ఉన్న స్టాక్ యార్డుకు తరలిస్తున్నారు. ఇసుక క్వారీల నిర్వహణ ఏ విధంగా చేపడుతున్నారు ..? ఈ క్వారీలకు అనుమతులు ఎప్పటి వరకు ఉన్నాయనే పలు అంశాలపై ప్రశ్నించినట్లు తెలిసింది. షెడ్యూల్ ఏరియాలో అడ్డగోలు అనుమతులతో ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా పట్టా భూములలో ఇసుక మేటలు తొలగింపు చేపట్టిన ఇసుక క్వారీల వలన సమస్యలు తలెత్తుతున్నాయనే విషయంపై వివరణ అడిగారని వినికిడి. ఇసుక తవ్వకాలపై జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మహేందర్ .జీ అడిగిన ప్రశ్నలకు టీఎస్ఎండీసీ సిబ్బంది ముక్తసరి సమాధానాలు చెప్పి, ఇసుక



దందా వ్యవహారంపై గోదావరిలో భారీ యంత్రాలతో అడ్డగోలు తవ్వకాలు జరుపుతూ, పెద్ద పెద్ద టిప్పర్ లారీలతో గోదావరిలో నుంచి స్టాక్‌యార్డ్‌కు ఇసుక తరలిస్తున్న విషయాలు మెరుగుపరిచి, అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ .జీకు అక్రమ ఇసుక తవ్వకాలపై టీఎస్ఎండీసీ సిబ్బంది తప్పుడు సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తోంది.

-టీఎస్ఎండీసీ అధికారుల మెడకు ఉచ్చు ...

కత్తిగూడెం, రాజుపేట, పొదుమూరు ఇసుక క్వారీలలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలపై టీఎస్ఎండీసీ అధికారులు, రైసింగ్ కాంట్రాక్టర్‌కు వత్తాసు పలుకుతూ జిల్లా స్థాయి అధికారి వస్తున్న విషయం ముందే రైజింగ్ కాంట్రాక్టర్‌కు చేరా వేసి ఇసుక క్వారీలలో జరిగే దందాకు పరోక్షంగా సహకరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విచారణకు వచ్చిన అధికారులకు అక్రమ ఇసుక తవ్వకాలపై టీఎస్ఎండీసీ సిబ్బంది హరికథలు



చెబుతున్నారని తెలుస్తోంది. రాజుపేట, కత్తిగూడెం పట్టా, సొసైటీ క్వారీల్లో అక్రమ ఇసుక తవ్వకాలు చేపడుతున్నట్లు వార్త పత్రిక అనేక సాక్ష్యాధారాలు సేకరించింది. షెడ్యూల్ ఏరియాలో ఇక నుంచి గిరిజనేతర పట్టా ల్యాండ్ ఇసుక క్వారీలకు అనుమతులు ఇవ్వొద్దు అంటూ మౌకికంగా టీఎస్ఎండీసీ పీవో తారక్‌నాథ్‌రెడ్డిని ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం.

పీసా, 1/70 చట్టాలకు లోబడి ఏజెన్సీ ఏరియాలో పట్టా భూములలో ఇసుక క్వారీలకు అనుమతులు ఇవ్వాల్సి ఉంటుందని, ఆ ఖనిజ సంపదపై గిరిజనులకు మాత్రమే హక్కు ఉంటుందని, ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులకు హక్కులు లేవని చట్టం చెబుతోంది. చట్టాన్ని అమలు చేయాల్సిన జిల్లా అధికారులు 1/70 చట్టం విరుద్ధంగా అనుమతులు పొందిన పట్టాదారు క్వారీల్లో జరుగుతున్న అక్రమాలు చోద్యం చూస్తున్నారు.



ఈ అక్రమ ఇసుక మేటల వ్యవహారంలో అనేక అవినీతి చోటు చేసుకున్న నేపథ్యంలో ఆ ప్రభావం టీఎస్ఎండీసీ అధికారులు సిబ్బందిపై పడనుందని తెలిసింది. దీనిపై ఉన్నతాధికారులు లోతుగా అధ్యాయనం చేస్తున్నట్లు వినికిడి. అక్రమాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ... ఈ వ్యవహారంలో తలదూర్చిన అధికారులకు సైతం వేటు తప్పదని తెలుస్తోంది.

# పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలి

## -టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్

హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:

రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల కరువు బత్యాలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే.సోమశేఖర్ డిమాండ్ చశ్రారు.. మంగళవారం టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన హనుమకొండ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నూతనంగా ఎన్నికైన ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే డీఏలను విడుదల చేయాలని అలాగే పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని అన్నారు. జిల్లా కమిటీ సమావేశానికి హనుమకొండ జిల్లా అధ్యక్షులు సిహెచ్.రవీందర్ రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఎన్నికైన తర్వాత ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని అన్నారు. గత ప్రభుత్వ హాయాంలో సమయానికి డిఏలు రాక ఉద్యోగ, ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు



ఎదుర్కొన్నారని, నూతన ప్రభుత్వం వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రాజారామ్, ఎస్.జ్యోతి, జిల్లా కోశాధికారి డి.కిరణ్ కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కే.సదానందం, జి.భాస్కరరావు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అరాచకపు అవిశ్వాసం, అశోక్ రెడ్డి

మోత్కూర్ ప్రభాతవార్త:

మంగళవారం మోత్కూర్ సింగిల్ విండో బ్యాంక్‌లో తనపై పెట్టిన అవిశ్వాస తీర్మానం ఆరాచకమైనదని, అక్రమమైనదని సింగిల్ విండో ఛైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి వాపోయారు. సహకార సంఘం చట్ట ప్రకారం మూడు సార్లు బ్యాంక్ సమావేశానికి హాజరుకానీ డైరెక్టర్లను తొలగించే అధికారం ఛైర్మన్, సహకార సంఘనికి ఉంటుంది అన్నారు. అందులో భాగంగానే సంఘా డైరెక్టర్లు బయ్యని చంద్రశేఖర్, ఆకుల వెంకటేశ్వర్లు, మూడు సార్లు సమావేశానికి హాజరుకాకపోవడంతో వారిపై అనర్హత వేటు వేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ నాపై అవిశ్వాసం తీర్మాన నోటీస్ కాపీలో వారి సంతకాలు చెల్లవు అని, ఈనెల 18వ తేదీ వరకు స్టే విధించిన ట్రిబ్యునల్ కోర్టు కాపీని డీసీఓకి అందించినప్పటికీ ఇచ్చిన తీర్పు ఉల్లంఘిస్తూ ఏకపక్షంగా సమావేశం నిర్వహించడం సరికాదు అన్నారు. డీసీఓ కాంగ్రెస్ పార్టీ ఏజెంట్‌గా వ్యవహరిస్తూ నేను కూడా కోర్టులో చూసుకుంటానని నన్నే బెదిరిస్తూ మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. చట్ట ప్రకారం కాకుండా, సహకార సంఘం చట్ట నియమ, నిబంధనలకు విరుద్ధంగా ఈనెల 18వ తేదీ వరకు స్టే విధించినప్పటికీ అధికార దాహంతో నిర్వహించిన ఈ సమావేశం చెల్లదని అన్నారు.



ఏటూరునాగారం వార్త



మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# సైకిల్‌మోటార్‌పై మైక్‌తో బడిబాట కార్యక్రమం

నడికూడ,ప్రభాతవార్త:



వినూత్న రీతిలో సైకిల్ మోటార్‌పై మైక్‌తో చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ విద్యార్థుల నమోదు కోసం ప్రచారం చేశారు.గ్రామంలో వీదివీది తిరుగుతూ ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థుల అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుంది.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలు ప్రభుత్వం సమకూరుస్తుందని నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే దొరుకుతుందన్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా గ్రామంలో తిరుగుతూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించి తనదైన శైలిలో బైక్‌పై మైక్ పట్టుకొని ప్రచారం చేయడం జరిగింది.

# మృతునికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

నడికూడ,ప్రభాతవార్త:



నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకున్న చెలుమల్ల సాంబరెడ్డి మృతదేహాన్ని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి నివాళులర్పించారు.మాజీ ఎమ్మెల్యే వెంట మండల,గ్రామ ప్రజాప్రతినిదులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తప్పిపోయిన బాలుడిని అతని తండ్రికి అప్పగించిన ఇంత జార్ గంజ్ పోలీసులు

వరంగల్ క్రైమ్,ప్రభాతవార్త:

సోమవారం లక్కు నిషాద్ అనే పది సంవత్సరాల బాలుడు రైల్వే స్టేషన్ దగ్గర తప్పిపోయి ఏడుస్తూ తిరుగుతుండగా బ్లూ కోర్టు పోలీస్ వారు గమనించి స్టేషన్‌కు తీసుకురాగా విచారించి వాళ్లది ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బడిగావ్ గ్రామము అని తెలిసింది. బాలుడి తండ్రి ఉత్తరప్రదేశ్‌కు చెందిన నిరంజన్ ఇక్కడ వరంగల్‌లో పెయింట్ పనులు చేసుకుంటూ బతుకుతాడు అని, మద్యానికి బానిసై కొడుకుని పట్టించుకోకపో వడంతో బాలుడు ఒక్కడే ఏడుస్తూ కనిపించాడు. మంగలవారం ఇంతజార్ గంజి సీఐ మచ్చ శివకుమార్ వాళ్ళ తండ్రిని పిలిపించి కౌన్సిలింగ్ ఇప్పించి అతనికి అప్పగించడం జరిగింది.



# సింగరేణిలో వారసుల జీవితాలకు కొత్త ఉషోదయం

### వయో పరిమితిని 35 నుంచి 40 ఏళ్లకు పెంపు
### లబ్ధిపొందనున్న 300 మంది నిరుద్యోగులు
### సింగరేణిలో అమలైన ఎన్నికల హామీ

భూపాలపల్లి, ప్రభాతవార్త

సింగరేణిలో కారుణ్య నియామకాల కోసం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వయోపరిమితి 35 సంవత్సరాలు దాటి ఉద్యోగాన్ని కోల్పోతున్న వారికి యాజమాన్యం తీపి కబురు అందించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కమల్లు సింగరేణి కార్మికులకు ఇటీవల ఇచ్చిన హామీ మేరకు కారుణ్య నియామకాల్లో గరిష్ట వయో పరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవరాం సాయంత్రం సీఎండీ ఎన్ బలరాం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. దాదాపు దశాబ్ధ కాలంగా వయో పరిమితి నిభంధన వలన వందలాది మంది అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలను అందుకోలేకపోయారని, సుధీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఇటీవల హైదరాబాద్ విగ్రహ ప్రాంగణంలో బదిలీ వర్కర్‌లకు అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లు ఇస్తున్న క్రమంలో సీఎం, డిప్యూటి సీఎం సూచించారు. ఈ విషయంలో కూలంకషంగా చర్చించిన సింగరేణి బోర్డు ఆఫ్ డైరెక్టర్‌ల సమావేశంలో ఒప్పించి సానుకూల నిర్ణయం తీసుకున్నట్లు సీఎండీ పేర్కొన్నారు. 2018 మార్చి 9వ తేది నుండి ఈ గరిష్ణ పరిమితి సడిలింపు స్కీంపు వర్తింపచేస్తామని తెలియజేశారు. దీనివల్ల ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న 300 మందికి తక్షణమే ప్రమోజనం చేకూరనుంది. గరిష్ట వయోపరిమితి దాటిన వాళ్లు సింగరేణిలో ఉద్యోగం పొందటం కోసం నకిలీ ధృవీకరణ పత్రాలను తయారు చేసి తప్పుడు మార్గాలను అన్వేశించటం జరుగుతోందని, దాని వల్ల విజిలెన్స్ కేసులు ఎదుర్కోవటంతో పాటు బెనిఫిట్స్‌ను కోల్పోతున్నారని, వయోపరిమితి పెంపుతో తప్పుడు మార్గాలను ఆశ్రయించరాదని పేర్కొన్నారు. 40 ఏళ్లకు సవరించబడిన ఉత్తర్వుల ప్రకారం అర్హులైన వారికి వెంటనే ఉద్యోగాలు కల్పించటం జరుగుతుందని సంస్థ సీఎండీ ఎన్ బలరాం పేర్కొన్నారు. ఇందుకోసం ఆయా అభ్యర్థులు సంబందిత ఏరియాల్లో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. అయితే ఇప్పటికే ఉద్యోగానికి బదులు ఏక మొత్తంను తీసుకన్న వారికి కానీ, అర్హులైన వేరే వారసునికి ఉద్యోగం పోందిన వారు కానీ ఈ కొత్త సవరణ ప్రకారం తిరిగి ఉద్యోగం పొందే అవకాశం లేదని స్పష్టం చేశారు. గరిష్ట వయోపరిమితిని పెంచటం వలన అనేక మంది కార్మిక కుటుంబాలకు ప్రయోజనం పొందుతారని, తమ డిమాండ్‌ను పరిశీలించి సానుకూల ఉత్తర్వులను జారీ చేసినందున గుర్తింపు (ఏఐటియుసి), ప్రాతినిద్య( ఐఎన్‌టియుసి) సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు

# అనుమతి లేని తరగతులకు పాఠశాలల ప్రచారం

### -చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న మండల అధికారులు
### -ఇంగ్లీష్ మీడియం పాఠశాల అంటూ ఫీజు దోపిడిలు

బయ్యారం, ప్రభాతవార్త

మండలంలో ప్రతి విద్యాసంవత్సరంలో ప్రైవేట్ పాఠశాల యజమానులు విద్యాశాఖ అధికారుల, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వం అనుమతి లేకుండా ఏజెన్సీ గ్రామాల్లో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ వారి పాఠశాల గోడపత్రికలు, పాంప్లెట్‌లలో అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. మండలంలో విద్యాశాఖ ఐదు ప్రైవేట్ పాఠశాలలకు అనుమతి తీసుకున్నట్లు సమాచారం. వాటిలో గంధంపల్లిలో అక్షర విద్యాలయం, శ్రీగాయత్రి టెక్నోస్కూల్(మాస్టర్‌మైండ్), విశ్వజ్యోతి సొసైటి ఎడ్యుకేషన్(న్యూ ఆక్స్‌ఫర్డ్), నిర్మల్ గ్రామ్ ఇంగ్లీష్ మీడియం, శ్రీరామ ఇంగ్లీష్ మీడియం(బ్రిలియంట్ స్కూల్)లు ఉన్నాయి.

**-పాఠశాల అనుమతి ఒక పేరు నడిచేది మరోక పేరు:**

మండల విద్యాశాఖ అధికారులతో ప్రైవేట్ పాఠశాలల యజమానులు తమకున్న పలుకుబడితో పాటశాల ఒక పేరుమీద అనుమతి పొంది వారికి నచ్చిన పేర్లతో గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా మండల విద్యాశాఖ అధికారుల ప్రోద్భలంతో నడిపి స్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వాటిలో బ్రిలి యంట్, న్యూఆక్స్ ఫర్డ్, మాస్టర్‌మైండ్ ఇంగ్లీష్‌మీడియం అంటూ తమ కార్య కలాపాలను కొనసా గిస్తున్నట్లు సమాచారం.




**-నిబందనలకు తూట్లు, ఇష్టారాజ్యంగా అనుమతులు:**

ప్రైవేట్ పాఠశాలలకు అనుమతి కావాలంటే విద్యార్థులకు పక్కా భవన సముదాయం, క్రీడా ప్రాంగాణం, పాఠశాల వాహనాలకు ఫిజికల్ ఫిట్‌నెస్, ఫైర్ అనుమతి ఇవేవి లేకుండానే నిబందనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలకు యద్దేచ్ఛగా అధికారులు అమ్యమ్యాలకు అలవాటుపడి అనుమతులు ఇచ్చినట్లు స్థానికుల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# నిబంధనలకు అనుగుణంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా స్టేట్ ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్, సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రుయాల్టీ టు అనిమల్స్ నిబంధనలకు అనుగుణంగా ఎలాంటి జంతు బలులు జరగకుండా ఉండేందుకు డీసీపీ సీతారాం, ఏసీపీ అంకిత్‌కుమార్ శంఖ్వార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వెటర్నరీ డిపార్ట్మెంట్ అధికారులు, ముస్లిం పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాలపై సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ -48ప్రకారం పశుజాతుల రక్షణ, వాటిని అభివృద్ధి చేయుట, జంతువులను వధించుట నిషేధమని అన్నారు. ఈ ఆర్టికల్ ప్రకారంగా ఆవులు, దూడలు, పాలిచ్చే పశువులు, పనిచేసే పశువులను వధించడం నిషేధించబడిందని పేర్కొన్నారు. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 1977సంవత్సరంలో జంతు వధ నిషేధ చట్టాన్ని తీసుకవచ్చిందని తెఇపారు. ఈ చట్టం 19-12-76 నుంచి అమల్లోకి వచ్చిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత జీవో ఎంఎస్ నెంబర్ 45 లా (ఎఫ్) డిపార్ట్మెంట్ 1-6-2016న దీనిని తెలంగాణ ప్రభుత్వం స్వీకరించి అమల్లోకి తీసుకవచ్చిందని తెలిపారు.

-చట్టం ముఖ్య ఉద్దేశం..:




- **ఆవులను, ఆవుదూడలను (ఆడగాని, మగగాని) అదేవిధంగా బర్రెలను (ఆడా, మగ అయినా) వాటి దూడలను వధించడం నిషేధించబడినది.**
- 14సంవత్సరముల పైబడిన పశువులు పాలకు గానీ, పనికి గానీ అలాగే సంతాన ఉత్పత్తికి కానీ ఉపయోగపడని పశువులను సంబంధిత అధికారుల అనుమతి తీసుకొని వధించుకోవచ్చు. అవి ఎద్దులు, గేదెలు, దున్నపోతులు మాత్రమే. వీటికి సంబంధిత అధికారుల నుంచి ఫిట్ పర్ స్లాటర్ సర్టిఫికెట్ పొందిన తరువాత మాత్రమే అనుమతించబడును. వీటిని ప్రత్యేకమైన ప్రదేశంలో స్థానిక అధికారులు నిర్ణయించిన ప్రదేశంలో పూర్తి చేయాలి.
- **చట్టవ్యతిరేక స్లాటర్ చేయడం, వారికి సహాయం చేయడం, చట్టవ్యతిరేక స్లాటర్ ఎంకరేజ్ చేయడం, చేయడానికి ప్రయత్నించడం, ఉద్దేశపూర్వకంగా చంపడం ఇవన్నీ శిక్షార్హమైన పనులు.**
- వీటిచి చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం నోటీసు చేయకుండానే అరెస్టుచేయడం జరుగుతుంది. ఫెనాల్టీగా రూ.వెయ్యి జరిమానా, అంతేగాకుండా మూడునెలల కారాగార శిక్ష విధించబడుతుంది. కొన్ని సందర్భాల్లో రెండూను విధించవచ్చు. దీనికి సంబంధించి పోలీస్, రోడ్‌ట్రాన్స్పోర్ట్, మార్కెటింగ్, వెటర్నరీ, అర్బన్ అండ్ రూరల్, సంబంధిత ఇతర శాఖల అధికారులందరూ తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాని ఆదేశించారు. సమావేశంలో కన్వీనర్ డాక్టర్ ఎస్ఎల్.మనోహర్, డీవీహెచ్ఓ డాక్టర్ వై.నర్సయ్య, జిల్లాలోని పశువైద్యులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలను అరికట్టాలి

భూపాలపల్లి, ప్రభాతవార్త

నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్యా అద్యక్షులు రాదారపు మల్లయ్య డిమాండ్ చేశారు. భూపాలపల్లి పట్టణంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ స్టార్ట్ అయినందున నకిలీ విత్తనాలు, పురుగుమందులు అమ్మ టానికి దళారులు ముందుకు వస్తున్నారని అన్నారు. అనేక మంది రైతులకు మాయమాటలు చెప్పి లక్షలాది రూపాయలను పెట్టుబడి పెట్టిన వారికి ఆరుగాలం కష్టపడి పనిచేస్తే ఎట్టకేలకు నష్టం మిగిలుతుందని, ఈ క్రమంలో మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వానాకాలం వచ్చినందున బ్యాంకుల ద్వారా రుణాలను అందజేయాలని రాదారపు మల్లయ్య కోరారు.

# ప్రాణాలు పోయినా పట్టించుకోరా...

### -మల్లారం ఆరవాగు బ్రిడ్జి మీద భారీ గుంతలు
### -దానికి తోడు లీక్ అవుతున్న మిషన్ భగీరథ పైపులైన్

మల్హార్‌రావు, ప్రభాతవార్త





మండలంలోని మల్లారం గ్రామపంచాయితీ పరిధిలో కొయ్యూరు ప్రధాన రహదారిపై గల ఆరే వాగు వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ఇప్పుడా అప్పుడా అన్న చందంగా మారింది. తాడిచర్ల ఉపరితల బొగ్గు గనుల నుండి భారీ వాహనాలలో బొగ్గు తరలింపు మరియు మల్లారం ఇసుక క్వారీ నుండి ఇసుక రవాణాతో బ్రిడ్జి పైన ఉన్న లేయర్ పూర్తిగా చెడిపోయి భారీ గుంతలు ఏర్పడడం జరిగింది. దీనికి తోడు బ్రిడ్జి పై నుండి వెళ్తున్న మిషన్ భగీరథ పైపులైన్ లీక్ అవడంతో బ్రిడ్జి పై నీరు నిలిచి వచ్చిపోయే ప్రయాణికులకు నరకం చూపిస్తున్నాయి. నీరు నిలువ ఉండడండో గంత లోతు తెలియక ద్విచక్ర వాహనదారులు పడిపోతున్న సంఘటనలు ఇటీవల చోటు చేసుకుంటున్నాయి. ఇంత జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు గానీ, మిషన్ భగీరథ అధికారులు గాని పట్టించుకున్న పాపాన పోవడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ ని అరికట్టి, ఆరేవాగు వంతేన పై మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# వయోజనులందరికి ఉచితంగా బిసిజి వ్యాక్సిన్

### -జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి

మహబూబాబాద్, ప్రభాతవార్త

జిల్లాలో 18సంవత్సరాల పైబడిన వయోజనులందరికి ప్రభుత్వం ఉచితంగా బిసిజి వ్యాక్సిన్ ఇస్తున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. మంగళవారం స్థానిక ఐఎంఏ హాల్లో రెండవ రోజు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ టీకాపై వైద్యశాఖ సిబ్బంది ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా ఎవరైనా అనారోగ్యంగా ఉన్నా, టిబి పెషంట్స్ అయినా, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు, పోషకాహార లోపం ఉన్న వారికి, 18సంవత్సరాల లోపు వారికి, గత మూడు నెలల్లో రక్తమార్పిడి చేసుకున్న వ్యక్తులకు, హెచ్ఐవి సోకిన వ్యక్తులకు గాని ఈ వ్యాక్సిన్ ఇవ్వకూడదని సూచించారు. ఈ శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రాథమిక ఆరోగ్యకేంద్రం స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. వ్యాక్సిన్ కేంద్రాలను ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాలు, ఆయుష్మాన్ కేంద్రాల్లో ఏర్పాటు చేస్తున్నామని ఎవరు కూడా అపోహ పడొద్దని సూచించారు. ఎవరేవరికి ఇవ్వాలో గుర్తించిన తర్వాతే వారికి వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, డాక్టర్ మురళీధర్, డాక్టర్ విజయ్ కుమార్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు, కేవి రాజు, శ్రీనివాస్, రామకృష్ణ, డిడియం సౌమిత్, డేమిలోజిస్ట్ రవి, నీలిమశ్వేత, అశోక్, శ్రీనివాస్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పనులు నాణ్యతతో చేపట్టాలి

### -స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

రహదారుల పనులు నాణ్యతతో చేపట్టాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయం సమావేశ మందిరంలో నియోజకవర్గ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, ఐటీడీఏ ఏటూరు నాగారం గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపడుతున్న రహదారుల పనులను జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా ఆధ్వర్యంలో సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ విద్య, వైద్యంకు సంబంధించిన పనులకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలన్నారు. (సీడీఎఫ్) నియోజకవర్గ అభివృద్ధి (ఎస్‌డీఎఫ్) రాష్ట్ర అభివృద్ధి నిధులు (ఎంఒ-ఎంబీ) అమ్మ ఆదర్శ పాఠశాల నిధులు, (ఈజీఎస్) ఉపాధిహామీ పథకం, (ఎన్‌హెచ్‌ఎం)జాతీయ ఆరోగ్యమిషన్ కింద పనులకు విడుదల చేసిన నిధులను సకాలంలో వినియోగించి పాఠశాలల్లో అదనపు వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే అదనంగా నిధుల కొరకు కృషి చేస్తామన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన ప్రాధాన్యత గల రహదా రులను మాత్రమే చేపట్టాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులు డిసెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో 89పనులకు గాను 29మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని మిగతా పనులు త్వరితగతిన చేపట్టి సత్వరమే పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ట్రైబల్



వెల్ఫేర్ ఆధ్వర్యంలో 33పనులు ఉండగా 9మాత్రమే పూర్త య్యాయని మిగిలిన పనులను త్వరితగతిన చేపట్టాలన్నారు. జాప్యం తగదన్నారు. 95-96సంవత్సర కాలంలో చేపట్టిన రహదారులు నేటికీ నాణ్య తతో ఉన్నాయని, 2000సంత్సరం తరువాత చేపట్టిన రహదారి పనులలో నాణ్యత లేకపోవడం పర్యవేక్షణ లోపంగా ప్రస్ఫుట మవుతున్నదన్నారు. రహదారి నిర్మాణ పనులలో అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలలో బంజార భవన్ నిర్మాణాలకు నిధులు ఉన్నాయని వెంటనే నిర్మాణం కొరకు స్థలం మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంగా ఉన్నందున డివిజన్‌స్థాయిలో కార్యాలయాల ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, పంచాయతీరాజ్‌శాఖ ఎస్ఈ కె.రఘువీరారెడ్డి, ఐటీడీఏ ఏటూర్‌నాగారం ట్రైబల్ వెల్ఫేర్ ఈఈడీ వీరభద్రం, పంచాయతీరాజ్ శాఖ ఈఈ చంద్రశేఖర్ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# నగరానికి తమిళనాడు అధికారుల బృందం

### మేయర్, కమిషనర్‌తో భేటీ

### శానిటేషన్ విధానాలు వివరించిన మేయర్

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

వరంగల్ మహానగరంలో అమలు చేస్తున్న శానిటేషన్ విధానాల అధ్యయనానికి తమిళనాడుకు చెందిన మున్సిపాలిటీ అధికారుల బృందం మంగళవారం నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించింది. నగర సందర్శనలో భాగంగా బల్దియా ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణిని మున్సిపల్ అధికారుల బృందం కలిసింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మేయర్ వరంగల్ నగరంలో అమలు చేస్తున్న అత్యాధునిక శానిటేషన్ పద్ధతులను తెలియజేశారు. జిడబ్ల్యుఎంసి నిర్వహిస్తున్న మలశుద్ధి నిర్వహణ (ఎఫ్ఎస్‌టిపి)ల అధ్యయనంలో భాగంగా అమ్మవారిపేటలో గల కేంద్రాన్ని సందర్శించి ప్లాంట్ ట్రీట్మెంట్‌ల సామర్థ్యం ఎంత, నిర్వహణ చేసే వారు. విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్పత్తి అయ్యే సహా అంతనయ ఉత్పన్నాలు గురించి వివరించారు. అమ్మ వారిపేటలో మరో 150 ఎంఎల్‌డి ఎఫ్ఎస్‌టిపి త్వరలో వినియో గంలోకి వస్తుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. బల్దియాలో పారిశుధ్య నిర్వహిణ తీరును బృందం ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఎఫ్ఎస్‌టిపిల నిర్వహణలో స్వయం సమఆయక మహిళా బృందాలను భాగస్వామ్య చేయడం, బంకా బయో వారిచే నిర్వహించే ట్రీట్‌మెంట్ విధానం, మండించి మల వ్యర్థాలను మెన్యూర్ (ఎరువుగా) మార్చే ప్రక్రియ గురించి హోజ్ హోల్డ్స్న డి-స్లడ్జింగ్ పద్ధతులను వివరించారు. ఈ ప్రక్రియలు భాగంగా సిబ్బంది , పిపిఈ కిట్ల వినియోగం, మనుషుల ద్వారా కాకుండా యంత్రాల



ద్వారా సెప్టిక్ ట్యాంకులను శుభ్రపరచడంతో పాటు బల్దియా ప్రయోగాత్మకంగా 53వ డివిజన్ ఆదర్శ కాలనీలో ప్రారంభించిన సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ ప్రక్రియ విధానాన్ని స్థానికులకు అడిగి తెలుసుకున్నారు. పారిశుధనయ సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు, సిబ్బంది ఆరోగ్యం పట్ల జిడబ్ల్యుఎంసి తీసుకుంటున్న చర్యలు మేయర్ వారికి వివరించారు. 14420 టోల్‌ఫ్రీ నెంబర్ గురించి నగర వాసుల్లో చైతన్యం కలిగించడంతో పాటు ప్రతి మూడు సంవత్సరాలకు కొకసారి సెప్టిక్ ట్యాంక్‌లను క్లీనింగ్ చేయిస్తున్నట్టు మేయర్ తెలిపారు. జిడబ్ల్యుఎంసి అనుసరిస్తున్న విధానాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన అధికారులు ప్రత్యేకంగా అభి నందించారు. నగరం ఒక లెర్నింగ్ ప్లాట్‌ఫాం (నేర్చుకునే వేదిక) లా ఉంది కితాబిచ్చారు. అనంతరం తమిళనాడు బృందం జిడబ్ల్యుఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ కార్య క్రమంలో బల్దియా ముఖ్య ఆరోగ్యధికారి డా.రాజేష్, అస్కి ప్రతినిధులు డా.రాజ్‌మో హన్‌రెడ్డి, ఓం ప్రకాశ్, తమిళనాడు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ముంపు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### హన్మకొండ, వరంగల్ లోతట్టు ప్రాంతాల సందర్శన

పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త

వరంగల్, హన్మకొండ జంట నగరాల్లోని ముంపు ప్రాంతాల్లో వరద ముంపు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ శానిటేషన్ అధికారులను ఆదేశించారు.

మంగళవారం హన్మకొండ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన రామకృష్ణ కాలనీ, ఎస్‌బిహెచ్ బ్యాంకు కాలనీ, ప్రగతి నగర్ కాలనీ, సమ్మయ్య నగర్, నయీం నగర్, బొక్కలగడ్డ, హన్మకొండ బస్టాండ్ రోడ్డు ప్రాంతాలతో పాటు వరంగల్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలైన రామన్నపేట 12 మోరీల ఏరియా, ఎన్టీఆర్ నగర్, సంతోష్ మాతా కాలనీ, ఖమ్మం బైపాస్ రైల్వే బ్రిడ్జి బిఆర్‌నగర్, నాని గార్డెన్ ఏరియా, కడిపికొండ రోడ్ ఏరియా, డికెనగర్, గరీబ్ నగర్, మైసయ్య నగర్, గాంధీ నగర్ ప్రాంతాల్లో పర్యటించి చేపట్టాల్సిన చరనయలపై కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే క్రమంలో ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సమిష్టితో పని చేసి నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా బల్దియా పరిధిలోని లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నీరు నిల్వ ఉంటే ఆవసరం మేరకు కచ్చా కాలు వల్లో ఎప్పటి కపుడు వ్యర్థా లను తీసి నీరు ఆగ కుండా చూడాలని, డ్రైనేల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటి కపుడు పూడిక తొల గించాలని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎస్ఈ కృష్ణా రావు, సిఎంహెచ్ఓ డా.రాజేష్, డిప్యూటీ కమిషనర్ రవీందర్ కృష్ణారెడ్డి, ఈఈలు రాజయ్య, శ్రీనివాస్, ఎసిపి శ్రీనివాసరెడ్డి, శానిటరీ సూపర్ వైజర్‌లు సాంబయ్య, నరేందర్, డిఈలు, టిపిఓలు, ఏఈలు, బిల్డింగ్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



#### ముంపు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటన

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే 28వ డివిజన్‌లో లోతట్టు ప్రాంతాలైన సంతోషిమాత కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, సాయినగర్ కాలనీలను సంద ర్శించారు. నీట మును గుతున్న ప్రాంతాల సమస్యల పరిష్కారానికి రూ. 158 కోట్లు కేటా యించడం జరిగిందని, ఇందుకు సంబంధించి పనులను ప్రారంభించడానికి సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, డివిజన్ అధ్యక్షుడు కురిమిళ్ల సంపత్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# జిల్లాలోని ఆసుపత్రుల్లో విస్తృత తనిఖీలు

### -ప్రతి హాస్పిటల్‌లో ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

### -డాక్టర్ సి.హెచ్ బిందుశ్రీ

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ప్రభాతవార్త



జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి ఆదేశాల మేరకు పివో ఎంహెచ్ఎన్ డాక్టర్ సి.హెచ్ బిందుశ్రీ మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని పలు ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ మేరకు మైత్రి సూపర్‌స్పెషాలిటి హాస్పిటల్, వీర్స్ డయాగ్నోస్టిక్ సెంటర్, విజయాస్ మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ తదితర ఆసుపత్రుల్లో అల్ట్రా సౌండ్ స్కానింగ్ రికార్డులను, స్కానింగ్ మిషన్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు మాత్రమే గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయాలన్నారు. అదేవిధంగా స్కానింగ్ సెంటర్లలో ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. గర్భిణీ స్త్రీ యొక్క పిండం ఆడ, మగ అని చెప్ప కూడదని అలా చెప్పడం పిసిపిఎన్‌డిటి యాక్ట్-1994 చట్టం ప్రకారం నేరమని, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే రూ.10వేల జరిమానా విదించడం జరుగుతుందన్నారు. ఆమె వెంట డిపిహెచ్ఎన్‌వో కావేటి మంగమ్మ, అరుణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# రైతు నేస్తాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, ప్రభాతవార్త



రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య సూచించారు. హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం కొరకు రైతులలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించుటకు పలు సూచనలు చేశారు. నర్సంపేట కేంద్రంలోని రైతు వేదిక నుంచి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లా వ్యవసాయ అధికారి ఉషాద యాల్‌తో కలిసి హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడం కొరకు ప్రతి మంగళవారం శుక్రవారం విస్తరణాధికారులు రైతులతో రైతు నేసత్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాగు రంగానికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్నట్లు రైతులు వ్యవసాయ రంగంలో పాటు అనుబంధంగా చేపలు పాడి పశువుల పెంపకం వంటివి చేపట్టాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన అలవాట్లను, విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. రైతు నేస్తం కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు పాల్గొంటారని, రైతులు సమస్యలను వారి దృష్టికి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషదయాల్, ఆర్డీవో కృష్ణవేణి, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ తల్లికి మొక్కు చెల్లించిన చంద్రబాబు భక్తుడు

రఘునాథపల్లి, జూన్ 11 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అఖండ విజయం సాధించిన సందర్భంగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలకేంద్రంలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌కె.రాజు మంగళవారం నూట ఒక్క కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. గతంలో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ రాజు రఘునాథపల్లి



మండలం నుంచి గతసంవత్సరం 2023, అక్టోబరు 7న రాజమండ్రి వరకు సైకిల్‌యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలోని ఎల్లమ్మ ఆలయంలో ఏపీ రాష్ట్రంలో టీడీపీ విజయం సాధిస్తే నూట ఒక్క కొబ్బరికాయలు కొడతానని ఆయన మొక్కుకున్నట్లు తెలిపి చెల్లించానన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు బొక్క రాంచంద్రయ్య, ఎడ్ల మల్లేశ్, ఉమ్మగోని నర్సయ్య, ఎండి.జహంగీర్, దశరథ, గండికోట యాదగిరి, మాల మల్లేశం, మరాఠి వీరస్వామి, కొంగరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో ఐరన్ లెగ్ పాడి కౌశిక్..

### -పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 11 ప్రభాతవార్త :




తెలంగాణరాష్ట్ర సమితి ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేసిన కార్యకర్తలను పక్కనపెట్టి హుజురాబాద్‌లో ఆత్మహత్య పేరుతో చావుతప్పి లొట్టబోయినట్లు గెలిచిన కౌశిక్‌ను కేసీఆర్ టైగర్ గా సంబోధించడం వల్లనే పార్లమెంట్‌లో కొట్లాడి తెచ్చిన బీసీ బిడ్డ పొన్నం ప్రభాకర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ దుయ్యబట్టారు. మంగళవారం కేయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ నాడు తెలంగాణ అంటే కేసీఆర్, కేసీఆర్ అంటే తెలంగాణ ఉన్న పార్టీలో కుటుంబ పాలనను వ్యతిరేకించినందుకు ఈటెల రాజేందర్‌ను గెలవడానికి ఐరన్ లెగ్ పాడి కౌశిక్ లాంటి ఉద్యమ ద్రోహులను ప్రోత్సహించి హుజురాబాద్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ పతనానికి బీజం వేసుకున్నారని, జాతీయస్థాయిలో పేరు ప్రతిష్టలు సంపాదించి రాష్ట్ర మంత్రిగా తెలంగాణ ప్రజల మన్ననలు పొందుతున్న పొన్నం ప్రభాకర్ ఎదుగుదలను ఓర్వలేక అక్కసుతో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ విమర్శలకు దిగడం దిగజారుడు తనానికి పరాకాష్ట అని, ఇటువంటి ఐరన్ లెగ్ నాయకుల వల్ల ఇప్పటికే బీసీలకు దూరమై అధికారం కోల్పోయిన కేసీఆర్ స్థాపించిన పార్టీ ఎగ్జిట్ అయ్యే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మల్లేశ్వర్ జోష్యం చెప్పారు. గతంలో రాజకీయ పార్టీల్లో ఐరన్ లెగ్‌లను ప్రోత్సహించిన ఆయా పార్టీలు భ్రష్టు పట్టి పోతాయనేదానికి ఆంధ్రప్రదేశ్ ఎన్నికలే ఉదాహరణ అంటూ అభిప్రాయపడ్డారు. 23సంవత్సరాల అనుభవం గల బీఆర్ఎస్ పార్టీకి టైగర్లు ఎవరు..? గోడమీద పిల్లులు ఎవరు ? అనేది తెలియనంతకాలం అట్టడుగు వర్గాలు దూరమవడం ఖాయం అన్నారు. ఇప్పటికే కేసీఆర్ కోటరీ కారణంగా తెలంగాణ సమాజం ఈసడించుకొని పార్లమెంట్ ఎన్నికల్లో కర్రు కాల్చి వాతపెట్టిన విషయం గుర్తెరుగితే మంచిదని సంగని మల్లేశ్వర్ హితబోధ చేశారు. సమావేశంలో పాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, పాస్ రాష్ట్ర నాయకులు బూర విద్యాసాగర్, మెరుగు బాబుయాదవ్, జిల్లా ప్రధాన కారయదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వంగల సుధాకర్ పాల్గొన్నారు.

## మహాజ్ఞాన సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

దంతాలపెల్లి,జూన్ 11,ప్రభాతవార్త



మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మహాజ్ఞాన సమ్మేళన పోస్టర్‌ను మహాజ్ఞాన సమాజం మండల అధ్యక్షులు మిడుతపల్లి వెంకన్న చేతుల మీదుగా మంగళవారం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బాబాసాహేబ్ భారత రాజ్యాంగం గురించి ప్రతి భారతీయుడు ఖచ్చితంగా అవగాహణ కలిగి ఉండాలని ఇది భారతీయుని ప్రథమ కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మహాజ్ఞాన సమ్మేళన నిర్వాహకులు, వ్యవస్థాపక అధ్యక్షులు విశ్వనాద్ గోవిఅంస, దర్శనాల శ్రవణ్, ఎన్ ఉపేందర్, హరీష్, సమారపు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల మందు వేసుకుంటే చిన్నపిల్లల ఎదుగుదల

దుగ్గొండి, జూన్ 11, ప్రభాతవార్త



నట్టల మందు చిన్నపిల్లలు వేసుకుంటే పిల్లల ఎదుగుదల ఉంటుందని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశాలకు, ఏఎన్ఎంలకు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవంపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 20న జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల లోపు ఆల్‌బెండోజోల్(నట్టల ముందు) వేసుకోవాలన్నారు. ఈ గోలీలు వేసుకుంటే రక్తహీనత బుద్ధి మాంద్యం, కడుపులో మంట పోతాయన్నారు. పిల్లల ఎదుగుదల ఉంటుందన్నారు. నట్టల గులికలు వేసుకుంటే చిన్నపిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. సంవత్సరానికి రెండు సార్లు వేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఆశాలు, ఏఎన్ఎంలు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, పీహెచ్ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు మంజుల, ఏఎన్ఎంలు సరస్వతి, ప్రేమలత, రోజమ్మ, బుజ్జమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

## నేడే దుగ్గొండి మండల సర్వసభ్య సమావేశం

దుగ్గొండి, జూన్ 11, ప్రభాతవార్త

నేడు దుగ్గొండి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి సకాలంలో అధికారులు హాజరుకావాలన్నారు.

## అనారోగ్యంతో ఆటో కార్మికుడు మృతి

చెన్నారావుపేట, జూన్ 11, ప్రభాతవార్త



అనారోగ్యంతో ఆటో కార్మికుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో మంగళవారం నెలకొంది. గ్రామానికి చెందిన హంస శ్రీనివాస్ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటాడన్నారు. ఇటీవలే ఇతను అనారోగ్యానికి గురయ్యాడన్నారు. వెంటనే చికిత్స నిమిత్తం నర్సంపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారన్నారు. ఆరోగ్యం విషమించి చికిత్స పొందుతూ మృతిచెందాడన్నారు. మృతుడికి భార్య కుమారుడు కుమార్తె ఉన్నారు.

**-తోటి ఆటో కార్మికుల సంతాపం....**

కాగా విషయం తెలుసుకున్న తోటి ఆటో కార్మికులు అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమతో పాటు నిత్యం ఉండే శ్రీనివాస్ మృతి విచారకరమని వారు పేర్కొన్నారు. పరామర్శించిన వారిలో ఆటో యూనియన్ సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షపతి, ఉపాధ్యక్షుడు వైనాల రాజేష్, బాష, సిద్ద ఉపేందర్, వల్ల ఉప్పలయ్య, ననుమాస రాములు, గంప సారయ్య, రాజు, రమేష్, రవి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జనగామ



వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## జాబ్‌మేళాలో ఎంపికైన వారికి ఈనెల 14న ఇంటర్వ్యూ

జనగామ టౌన్, జూన్ 11 ప్రభాతవార్త :




యస్ బ్యాంక్ హైదరాబాద్ సీనియర్ ఆఫీసర్స్ ఉద్యోగాలకు నిర్వహించిన జాబ్‌మేళాలో రాతపరీక్ష ద్వారా ఎంపికైన 49మంది అభ్యర్థులకు ఈనెల 14న హైదరాబాద్‌లో ఇంటర్వ్యూ న్విహించబడుతుందని జిల్లా ఉపాధి అధికారిణి సిహెచ్.ఉమారాణి తెలియచేశారు. మంగళవారం జనగామ జిల్లా ఉపాధికార్యాలయం వారి ఆధ్వర్యంలో జనగామ జిల్లాకేంద్రంలోని సిద్దిపేట రోడ్డులోగల ఏకశిల ప్రైవేటు ఐటీఐ లో యస్ బ్యాంక్ హైదరాబాద్ సీనియర్ ఆఫీసర్స్ ఉద్యోగాలకోసం ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన ఇంటర్వ్యూలో 105మంది అభ్యర్థులు పాల్గొనగా ఇందులో మొదటి రౌండ్ రాత పరీక్ష ద్వారా 49మందిని ఎంపిక చేశారు. ఎంపికైన అభ్యర్థులకు చివరి రౌండ్ ఇంటర్వ్యూను ఈనెల 14వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్‌మేళ కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారిణి సిహెచ్.ఉమారాణి, యస్‌బ్యాంక్ హైదరాబాద్ తరుపున టైమ్స్‌ప్రో బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటీవ్ బి.కుమార్, ఏకశిల ప్రైవేటు ఐటీఐ ప్రిన్సిపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

రఘునాథపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బి.మనోహర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరచారి అన్నారు. ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమం రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలో 6వ రోజు మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని ఇంటింటా సందర్శనలో భాగంగా బడిబయటి పిల్లలను గుర్తించి ప్రాథమిక, ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో చేర్పించుటకై తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్నివసతులు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను వివరిస్తూ విద్యార్థుల పేర్లు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి కాంప్లెక్స్ సీఆర్పీ ఎడ్ల కనకయ్య, ఉపాధ్యాయులు వి.గౌరీశ్వరి, గ్రామ కారోబార్ కొయ్యడ బిక్షపతి, అంగన్‌వాడీ టీచర్స్ రజిత, యాదలక్ష్మీ, లావణ్య, స్కూల్ ఛైర్మన్స్ ఎం.ఇందిర, సిహెచ్.సంధ్యారాణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

రఘునాథపల్లి, జూన్ 11 ప్రభాతవార్త :



రైలుకిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రఘునాథపల్లి మండలం నిడిగొండ రైల్వే ప్లై ఓవర్ బ్రిడ్జివద్ద మంగళవారం చోటుచేసుకుంది. రైల్వే జీఆర్‌పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల నాసపూర్కు చెందిన సుంకరి రవికుమార్ (31) గుర్తుతెలియని రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ రమణారెడినడ, కానిస్టేబుల్ సుదర్శన్, నరేష్ సందర్శించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# మారుతున్న కాలానుగుణంగా పిల్లలకు బాధ్యతలను గుర్తు చేయాలి

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

నర్సంపేట, జూన్ 11, ప్రభాతవార్త



మారుతున్న కాలానుగుణంగా పిల్లలకు బాధ్యతలను గుర్తు చేస్తూ వయోవృద్ధులు ఆదర్శంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం రైతు వేదిక నర్సంపేట తెలంగాణ రాష్ట్ర సీనియర్ సిటిజన్ కన్ఫడేషన్ నర్సంపేట వయోవృద్ధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో మహిళలు స్థితిగమ్‌లు అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు, నిర్వహణ జరిగినది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొని మహిళల బాధ్యతలు, హక్కులపై మాట్లాడినారు. మారుతున్న కాలానుగుణంగా పిల్లలకు బాధ్యతలను గుర్తు చేస్తూ వయోవృద్ధులు ఆదర్శంగా ఉండాలని కోరినారు. సీనియర్ సిటిజన్స్ కు వారిచ్చే సహాయ సహకారాలు తీసుకుంటూ వారికి కావలసిన పనులను ప్రభుత్వ పరంగా చేయగలమని తెలిపినారు. మహిళల పరిష్కారానికి కృషి చేస్తూ మహిళ పోలీస్ స్టేషన్ విభాగం ఏర్పాటు చేస్తామని తెలిపినారు. రాష్ట్రములోని సదస్సు, నర్సంపేటలో చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ మహిళ సదస్సులను కొనసాగించాలని ముందుకు సాగాలని కోరారు. ఈ సమావేశంలో ఉష దయల్, జెడిప జే.హైమవతి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, రెవెన్యూ విడిజనల్ అధికారి ఈఐ నెక్కొండ పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## గౌడ కులస్తులపై దాడిచేసిన విడిసిలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్**

నర్సంపేట, జూన్ 11, ప్రభాతవార్త




నిర్మల్ జిల్లా తానూర్ మండలం మహాలింగిలో గౌడ కులస్తులపై దాడి చేసిన విడిసిలపై కఠిన చర్యలు తీసుకోవాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. కల్లు వ్యాపారం కోసం విడిసి(విల్లెజ్ డెవలప్మెంట్ కమిటీ)కి సంవత్సరానికి 4.5 లక్షలు ఒప్పందంతో గీత కార్మికులు చెల్లించారు. ప్రస్తుతం 8లక్షలు ఇస్తేనే వ్యాపారం చేయాలని, లేని పక్షంలో కల్లు అమ్ముకోకూడదని విడిసి ఆంక్షలు పెట్టడంతో బాధితులు అంత డబ్బులు చెల్లించలేమని తెలిపారన్నారు. విడిసి సభ్యులు కల్లు వ్యాపారం చేయొద్దని చెప్పడంతో వ్యాపారం బంద్ చేసి చెట్లు ఎక్కి కల్లు అమ్ముకొని జీవనం సాగిస్తుంటే అది కూడా సహించని విడిసి పెద్దలు అడ్డుకున్నారని పేర్కొన్నారు. గ్రామంలో విడిసి సభ్యులు మరల డబ్బులు చెల్లించలేమని చెప్పిన గౌడ కులస్తులపై ఆగ్రహం చెందిన విడిసి సభ్యులయిన కృష్ణ పటేల్, గిరి నారాయణ, జరికోట పోశెట్టి, మారుతీతో పాటు మరో 10మంది గీత కార్మికుల ఇండ్లపై దాడులు చేయడం జరిగిందని, ఈ దాడిలో సాయినాథ్ గౌడ్ గాయపడటం జరిగిందన్నారు. ఇప్పటికైనా గీత కార్మికులపై దాడులు చేసిన విడిపి సభ్యులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, గీత కార్మికులకు న్యాయం చేయాలని రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలి

**-ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్**

చెన్నారావుపేట, జూన్ 11, ప్రభాతవార్త



రైతులకు జీలుగులు, పెసర్లు అదరు కోట అందించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండల అగ్రికల్చరల్ అధికారికి వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు జీలుగులు పెసర్లు అదనపు కోట అందించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. రైతులకు సబ్సిడీ కింద వచ్చే వ్యవసాయ పనిముట్లు పరదాలు, పంపులు, నాగాండ్లు అందించాలని అన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాపులపై దర్యాప్తు చేయాలని ఎమ్మార్పీ ధరలకంటే అధిక ధరలకు అమ్మే షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు పంటలపై అవగాహన సదస్సులు నిర్వహించాలని, భూసార పరీక్షలు నిర్వహించుకునేందుకు రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మొర్రి శ్రీను, సాంబయ్య, అచ్చా నాయక్, గోరేమియా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య**

నర్సంపేట, జూన్ 11, ప్రభాతవార్త



అమ్మ ఆదర్శ పాఠశాలల అభివృద్ధి పనులను త్వరితంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. మంగళవారం నర్సంపేట మండలంలోని రామవరం ఎంపీపీఎస్, నర్సంపేట ఎంపీపీఎస్, నర్సంపేట ఎంపీపీఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల గుర్తించి చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రూ. 24కోట్ల వ్యయంతో సుమారు 556 ప్రభుత్వ పాఠశాలలలో అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అభివృద్ధి పనులను గుర్తించి చేపట్టడం జరిగిందని, అందులో కొన్ని పూర్తి కాగా, మరికొన్ని పనులు తుది దశలో ఉన్నాయని వాటిని పాఠశాలల ప్రారంభానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు, నోటుబుక్కులు అందజేయడం జరిగిందని, మహిళా సంఘాలచే కుట్టిన ఏకరూప దుస్తులను పాఠశాల ప్రారంభం రోజున విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, సెక్టోవల్ ఆఫీసర్ సుధీర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ, ఆదర్శ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట, జూన్ 11, ప్రభాతవార్త



మండలానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. గత శాసన సభ ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికలను విజయవంతంగా అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికలను ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా నిర్వహించినందుకు, అలాగే మాదన్నపేట రబీ ఆయకట్టు రైతంగానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మాదన్నపేట రబీ ఆయకట్టు రైతులకు పూర్తి స్థాయిలో పంటలకు నీటిని అందించేందుకు సహకరించినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. మాదన్నపేట చెరువు క్రింద రబీ పంట పండించుటలో ఎమ్మెల్యే పెద్దలు దొంతి మాధవరెడ్డి, వ్యక్తిగత కృషి చాలా ఉన్నదని కలెక్టర్ రవీందర్‌రావుని అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిఎసిఎస్ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, మహేశ్వరం మాజీ సర్పంచ్ నిరంజన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి

నర్సంపేట, జూన్ 11, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఏబీఎస్ఎఫ్, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యు ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన సంఘాల నాయకులు బొట్ల నరేష్, దిడ్డిప్రార్థసారథి, అల్వాల నరేష్‌లు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో పీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రహేత్వ నియమాలు పాటించకుండా జిల్లాలోని ఉన్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్లో మెడికల్ ఐఐటి డీజీ, టెక్నో పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రైవేటు పాఠశాలలో ప్రభుత్వ నియమాలు పాటించకుండా పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, టైలు, షూలు, విక్రయించవద్దని జిల్లా కలెక్టర్‌కి విన్నవించారు.

## అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణం చేపట్టాలి

నర్సంపేట, జూన్ 11, ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్ర భవన నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకి స్థానిక అంగన్వాడీ టీచర్ నల్ల భారతి, సెక్టార్ సూపర్వైజర్ ఝాన్సీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సతీష్ కుమార్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నర్సంపేట పట్టణంలోని రామాలయం పాఠశాలలో జరుగుతున్న రిపేర్ పనుల పర్యవేక్షణ కోసం వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్యకి పాఠశాల మరియు అంగన్వాడీ పిల్లలచే స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారతి మాట్లాడుతూ రామాలయం పాఠశాల ఆవరణలో గల అంగన్వాడీకి శాశ్వత భవన నిర్మాణం కోసం కలెక్టర్ ప్రత్యేక నిధుల నుండి 10లక్షల రూపాయలను మంజూరు చేస్తూ ప్రొసిడింగ్స్ ఇచ్చి ఉన్నందున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి త్వరగా పనులు చేపట్టాలని కోరుతూ మంగళవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అంగన్వాడీ కేంద్రాలు పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నందున అదనపు పనులు కేటాయించరాదని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఆర్డీవో కృష్ణవేణి, ఎంపిడివో శ్రీనివాస్, ఎంఈవో రత్నమాల, ఎంఎన్ఓ సారయ్య, ఉపాధ్యాయులు రవీందర్, వెంకటేశ్వర్లు, ఏడిఎంసిఈ వహీదా, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఆడెపు రమ, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షురాలు క్యాతం తేజశ్రీ, ఆర్‌పి రజిత, అంగన్వాడీ టీచర్ గౌసియా, ఆయా సునీత, తల్లులు మౌనిక, రమ్య, మంజుల, శిరీష, స్రవంతి, నూరున్, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

<u>భూపాలపల్లి, జూన్11, ప్రభాతవార్త</u>

భూపాలపల్లి ది సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అసోసియేషన్‌లో 62 మంది సభ్యులుండగా బ్యాలట్ పద్దతిలో ఎన్నికలను ఎన్నికల ఇంచార్జీలు మేకల సంపత్‌కుమార్, బొమ్మన తిరుపతిరెడ్డి, సాయిని భాస్కర్, అల్లాడి జగన్‌మోహన్‌రావ్, తన్నీరు రమేష్‌ల ఆద్వర్యంలో జరిగిన ఎన్నికల్లో అసోసియేషన్ అధ్యక్షులుగా కొత్త హరిబాబు తిరిగి మూడవ సారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బడితెల స్వామి, ప్రధాన కార్యదర్శిగా కెక్కెర్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా గంట దేవేందర్‌రెడ్డి, కోశాధికారిగా జాడి తిరుపతి, కార్యవర్గ సభ్యులుగా బట్టు శ్రీనివాస్, కోనేరు సాంబశివరావు, నాగవెల్లి రాజలింగమూర్తి, పెరుమాండ్ల చంద్రమౌళి, కుంభం శ్రీనివాస







రెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల ఇంచార్జీలు మేకల సంపత్‌కుమార్ ఆద్వర్యంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గంను శాలువాతో సన్మానం చేసినం తర్వాత పదవి భాద్యతలు చేపట్టంలో భాగంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కొత్త హరిబాబు వ మా ట్లా డ ు త ా 2011 నుండి ఇప్పటి వరకు 13 ఏళ్లపాటు అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగి అనేక సమస్యలను పరిష్కరించటంతో పాటు సభ్యులకు అండగా నిలవటం జరిగిందన్నారు. మూడవ సారి అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కొత్త హరిబాబు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

<u>కాళేశ్వరం, జూన్ 11, ప్రభాతవార్త</u>

కాళేశ్వరం గ్రామానికి చెందిన లేతకరి నల్లగొండ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ఆర్జీ పెట్టుకోగా ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద లేతకరి నల్లగొండకు 27,000 రూపాయల చెక్కు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని మంగళవారం నాడు బాధితురాలికి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హైదర్, యువనాయకులు అరుణ్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలి

**-ప్రభుత్వ పాఠశాలలకు నూతన హంగులు**

**-విత్తనాలు ఎరువులు అధిక ధరకు విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు, పి.డి యాక్ట్ నమోదు**

**-రైతులు సన్న వడ్లు పండించేలా వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు చేయాలి**

**-సిఎస్ఆర్, డిఎంఎప్టి నిధులు ఈ జిల్లా అభివృద్ధికి ఖర్చు చేసేందుకు తీర్మానం**

**-జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

<u>ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి</u>

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జడ్పి వైస్ చైర్మన్ కల్లెపు శోభ అధ్యక్షతన జరిగిన జిల్లా పరిషతన సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు శాఖల అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ....జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు నూతన హంగులు ఏర్పడ్డాయని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతరం చేసి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చడానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మహిళా స్వయం సంఘాల ద్వారా పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను విద్యాశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పెండింగ్ ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. రేపు పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, పాఠశాలను సందర్శించి పండుగ వాతావరణంలో విద్యార్థులకు స్వాగతం పలకాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీల వివరాల నివేదిక అందించాలని ఖాళీలు నింపడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే జిల్లా పరిధిలోని మోడల్ స్కూల్ లో, ఇతర ప్రభుత్వ గురుకులాలలో నిరుపేద విద్యార్థులు చదువుకోవడానికి సీట్ల సర్దుబాటుకు జిల్లా కలెక్టర్ ద్వారానే కేటాయంచే విధంగా ప్రభుత్వం నుండి ఉత్తర్వులు తెస్తామని అన్నారు. వానాకాలం మొదలైనందున వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 43 వేల ఎకరాలలో పంట సాగు జరుగుతుందని ఎరువులు, యూరియా అందుబాటులో ఉంచుకోవాలని, విత్తనాలకు కొరత లేకుండా చూడాలని ఇప్పటికే వ్యవసాయ శాఖ కమిషనర్ తో మాట్లాడి 3 వేల పత్తి గింజల ప్యాకెట్లు మన జిల్లాకు కేటాయించామని కోరడం జరిగిందన్నారు. రైతులు దొడ్డు వడ్లు కాకుండా సన్నవడ్లు పండించే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు ఇవ్వాలని రాబోయే ఆర్థిక సంవత్సరం నుండి పాఠశాలలకు, హాస్టల్ లకు, రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని ప్రభుత్వం సన్నవడ్లు పండించే రైతులకు 500 బోనస్ ప్రకటించిందని తెలిపారు. ఇరిగేషన్, అగ్రికల్చర్, రెవెన్యూ శాఖల అధికారులు 500 ఎకరాల ఆయకట్టు





దాటిన చెరువుల కింద సాగవుతున్న పొలాలలో వరి నాట్లు వేసే విధంగా తై బంది చేయాలని రైతులు ముందస్తుగా వరి నాట్లు వేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ముందస్తు పంటలు సాగు వల్ల ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను కాపాడుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలలో రైతులను మోసం చేసి నకిలీ విత్తనాలు అమ్మకుండా చర్యలు చేపట్టాలని నకిలీ విత్తనాలు అమ్మిన, విత్తనాలను అధిక ధరకు విక్రయించినా, కృత్రిమ విత్తనాల కొరత సృష్టించిన పీ.డి యాక్ట్ నమోదు చేస్తామని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాలలో క్వింటాలకు 4 కిలోలు తరుగు తీస్తు రేతులను దోపిడి చేస్తున్నారని అలాంటి రైస్ మిల్లర్ పై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో రైతులను ఇబ్బందులకు గురి చేసిన, రైస్ మిల్లర్ల పై విజిలెన్స్ విచారణ చేయాలని సివిల్ సప్లై కమీషనర్ ను కోరడం జరిగిందని అన్నారు. ధాన్యం కొనుగోల్లలో అలసత్వం వహిస్తున్న సివిల్ సప్లై డి.ఎం.పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సంవత్సరం వర్షాకాలంలో భూపాలపల్లి జిల్లాలో తెగిపోయిన 129 చెరువుల మరమ్మత్తు పనులు చేపట్టగా 56 చెరువుల పనులు పూర్తి అయ్యాయని 64 చెరువుల పనులు పురోగతిలో ఉన్నాయని, 26 చెరువులకు టెండర్లు ఫైనల్ చేయడం జరిగిందని తెలిపారు. చెరువుల మరమ్మత్తు పనులలో నాణ్యత పాటించాలని ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులు పనులను పర్యవేక్షించి నివేదికను అందజేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా ఎస్ ఈ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఇన్చార్జ్ ఎస్.ఈ గా పనిచేస్తున్నారని తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజా ప్రతినిధులు తెలుపగా జిల్లా లోని 11 మండలాలకు ఒక ఎస్.ఈ ని 5 మండలాలకు ఒక ఈ.ఈ ని, 7 మండలాలకు ఒక ఈఈని నియమించాలని సభ సభ్యులు తీర్మానం చేశారు. ములుగు, భూపాలపల్లి, మంథని మూడు నియోజకవర్గాల పరిధిలోని 36 వేల ఎకరాలలో ఉన్న గ్యాప్ ఆయకట్టు పనులను చేపట్టడానికి 512 కోట్లతో అంచనాలు తయారు చేయడం జరిగిందని, తొందరలోనే నిధులు మంజురు చేయాలని దానితో పాటు డిబిఎం 38 చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు కావలసిన ప్రతిపాదనలు తయారు చేసి అందిస్తే సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామనిద తెలిపారు. మొరంచ వాగు పై ఉన్న నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టలలో ట్రాన్స్పర్మర్ లలో దొంగతనం జరిగిన విషయం తెలుసుకొని ఇరిగేషన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్లలో దొంగతనం చేసిన వ్యక్తులపై పోలీసు కేసు నమోదు చేయాలని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వద్ద ప్రభుత్వం నుండి ఒక వ్యక్తికి బాధ్యతలు అప్పగించాలని, సీ.సీ కెమెరా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ మధ్యకాలంలో ఇటుక బట్టీల యజమానులు చెరువుల నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని, చెరువుల నుండి రైతులు మాత్రమే మట్టి తీసుకెళ్ళాలని ఇటుక బట్టిలకు మట్టి తరలిస్తే పోలీస్ కేసు నమోదుతో పాటు వాహనాలను సీజ్ చేయాలని ఆదేశించారు. వానకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధుల పట్ల వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వానా కాలంలో ప్రబలే వ్యాధుల బారిన పడిన వారికి చికిత్స అందించాలన్నారు. దోమల నివారణ చర్యలు, కలిషితనీరు, అంటు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వ్యాధులు ప్రబలిన గ్రామాలను గుర్తించి దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని సూచించారు. మండల స్థాయిలో వైద్యశాఖ అధికారులు ఆసుపత్రులకు వచ్చే రోగుల వివరాలను ఎప్పటికప్పుడు తమకు నివేదిక అందించాలని గ్రామస్థాయిలో పంచాయితీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఇతర సిబ్బంది, ప్రతి శుక్రవారం నిర్వాహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అభివృద్ధికై చేసిన తీర్మానాలలో భాగంగా టేకుమట్ల రాఘవరెడ్డి పేట మధ్యలో చలివాగుపై వంతేన నిర్మాణానికి పనులు మొదలవడం జరిగిందని వంతేన నిర్మాణ ప్రాంతంలో వాగులో ఉన్న 2.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను ఖాళీ చేయాలని ఇంజనీరింగ్ అధికారులు సూచించారని టేకుమట్ల మండల పరిధిలోని రైతులు ప్రజలు వారి అవసరాల కోసం ట్రాక్టర్ల ద్వారా ట్రాక్టర్ వక్కంటికి 200 రూపాయలు చెల్లించి ఇసుక తీసుకు వెళ్లే విధంగా సభ లోని సభ్యుల ద్వారా తీర్మానం చేసి ఆమోదించారు. జిల్లాలోని డిఎంఎఫ్‌టి, సిఎస్ఆర్, సింగరేణి ద్వారా వచ్చే నిధులు ఆర్టికల్ 73,74 రాజ్యాంగం ప్రకారం మన జిల్లాలోనే ఖర్చు చేయాలని సభ్యులు తీర్మానం చేశారు. కరోనా వల్ల రెండు సంవత్సరాలు ప్రజాసేవలో ఇబ్బందులు ఎదుర్కొన్నామని వచ్చే నెలలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధుల పదవీకాలం ముగియబోతున్నందున ప్రజా ప్రతినిధులను పదవీకాలాన్ని పొడగించాలని మండలాలలో ఇప్పుడున్న రిజర్వేషన్ నే కొనసాగించాలని తీర్మానం చేశారు. రేగొండ మండల కొడవటంచ అర్చి నుండి బాగిర్తిపేట వరకు డబుల్ లైన్ రోడ్డు నిర్మాణానికి సభ్యులు ఆమోదం తో తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈవో విజయలక్ష్మి, జడ్పిటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన భూములకు రక్షణ కల్పించాలి

**-కోర్టులో ఉన్న భూములను పర్మిషన్ ఇచ్చిన కమిషనర్**

**-భూక్య శ్రీను కుటుంబాన్ని ఆదుకోవాలి**

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్**



మహబూబాబాద్,జూన్11,(ప్రభాతవార్త)

జిల్లాలో గిరిజనుల భూములకు రక్షణ కల్పించాలని సేవాలాల్ సంఘం నాయకులు, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటి పరిధిలోని భూక్య శ్రీనుకు చెందిన భూములు కోర్టులో ఉండగా మున్సిపల్ కమిషనర్ అట్టి భూములకు పర్మిషన్ ఇవ్వడంతో మంగళవారం వివిధ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం మున్సిపాలిటి ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనిగపురం గ్రామ వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను, వారి కుటుంబ సభ్యులకు వారసత్వంగా వచ్చిన భూముల సర్వే నెంబర్లు 275,278,279 భూముల్లో వారికి 90ఎకరాలు ఉండగా వారి తాతలు 50ఎకరాల భూమిని అమ్ముకోగా మిగిలిన 40ఎకరాల భూమిలో కొంతమంది కబ్జాదారులు తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించుకొని అట్టి భూముని కబ్జా చేశారని ఆరోపించారు. ఈ విషయంలో 2012లో కోర్టులో కేసు వేయగా గత ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌తో కుమ్మక్కై అట్టి భూములకు పర్మిషన్ ఇప్పించుకొని అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారని అన్నారు. కోర్టు కేసులో ఉండగా సదరు భూములకు పర్మిషన్ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇట్టి భూమిపై భూక్య శ్రీను పర్మిషన్ కోసం మున్సిపాలిటీలో ధరఖాస్తు చేసుకోగా అట్టి భూమి కోర్టు కేసులో ఉందని పర్మిషన్ ఇవ్వలేదన్నారు. అదే సర్వేనెంబర్‌లోని భూమిని వారికి ఎలా పర్మిషన్ ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. భూకబ్జా దారులకు ఒక న్యాయం, గిరిజనులకు ఒక న్యాయమా గిరిజన ఐక్యసంఘాలు ప్రశ్నిం చాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇట్టి విషయంపై పూర్తి విచారణ చేపట్టి బాధితుడు భూక్య శ్రీను కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసునాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్ననాయక్, హనుమాన్‌సేన రాష్ట్ర అధ్యక్షుడు రాములు ~ాయక్, గోరుసేన జిల్లా కార్యదర్శి బోడ హరిలాల్, భీమలాల్‌సింగ్,



భావసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## పదిరోజుల్లో సర్వే ప్రక్రియ పూర్తిచేయాలి

**-ఎంపివో పూర్ణచందర్‌రెడ్డి**

మరిపెడ,జూన్11,(ప్రభాతవార్త)



మంచినీటి సరఫరా ప్రక్రియకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పక్కాగా ఇంటింటి సర్వే జరుపాలని మండల పంచాయతీ అధికారి యడమల పూర్ణచందర్‌రెడ్డి గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం ఎంపిడివో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరా ప్రక్రియకు గ్రామప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. మిషన్ భగీరథ మంచినీటి సరఫరాలోని సమస్యలు, లోపాలను క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఏ ఒక్క ఇల్లు విడిచిపెట్టకుండా అన్ని ఇళ్లను సర్వే చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో చాలా ఇళ్లకు నీరు అందడంలేదని పైపలైన్ పగిలిపోయి నీరు వృదా అవుతుందని పిర్యాదులు వస్తున్నాయని అవి రాకుండా చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామకార్యదర్శి త్వరితగతిన సర్వే పూర్తిచేసి మిషన్ భగీరథ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి, వ్యవసాయశాఖ ఏఈవోలు, గ్రామీణ అభివృద్ధి క్షేత్రస్థాయి సిబ్బంది, అంగన్వాడి సూపర్‌వైజర్‌ల సమన్వయంతో పనిచేయాలన్నారు. సర్వేలో ఇంటి యజమాని పేరు, చిరునామా, ఆధార్‌నెంబర్, ఫోన్ నెంబర్, నల్ల ఫోటోలను మొత్తం 11రకాల వివరాలను తీసుకుంటారని తెలిపారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శులు ఉన్నారు.

## కురవి బిజెపి పార్టీలో సంబరాలు

కురవి,జూన్11,(ప్రభాతవార్త)



కేంద్రంలో మూడవసారి నరేంద్రమోడి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసి అధికారం చేపట్టడంతో మండలంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. టపాకాయలు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో దేశం సుభిక్షంగా ఉండబోతుందని వారు అన్నారు. ఈ సంబరాల్లో పాల్గొన్న వారిలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొణతం పెంటయ్య, మండల ప్రధాన కార్యదర్శి కోడి రామకృష్ణ, బుక్క శంకర్రావు, వెంకటేష్, కాశి, సుమన్, రాంజి, రమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రజానాట్యమండలి శిక్షణా తరగతులు

కురవి,జూన్11,(ప్రభాతవార్త)

మండలంలోని తట్టుపల్లి గ్రామంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిసాయని ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్టా నర్సింహ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ 20జిల్లాల నుండి సుమారు 150మందికి పైగా ప్రతినిధులకు రాజకీయ విద్యను బోధించామన్నారు. ప్రజా కళాకారుడు ఎలా ఉండాలి, శాస్త్రీయ ఆలోచన, కళ పుట్టుక పరిణామం, మతోన్మాదం, ప్రస్తు రాజకీయాలు, సోషల్ మీడియాలో కళాకారుల పాత్ర, ప్రజానాట్యమండలి ఉద్యమచరిత్ర, నిర్మాణం కర్తవ్యాలు అనే అంశంపై బోధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## డ్రా పద్ధతిలో విద్యార్థుల ఎంపిక

మహబూబాబాద్,జూన్11,(ప్రభాతవార్త)



బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం-2024-25కు గాను డ్రా పద్ధతిలో మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో అధనపు కలెక్టర్లు లేనిన్‌వత్సల్‌టోప్పో, డేవిడ్‌ల సమక్షంలో విద్యార్థుల చేత డ్రా తీయించి సీట్లు ఎంపిక చేశారు. ఈ మేరకు 1వ తరగతి నాన్ రెసిడెన్షియల్‌కు గాను 47సీట్లకు గాను, అదైవిదంగా 5వ తరగతి రెసిడెన్షియల్‌లో 50సీట్లకు గాను 37ధరఖాస్తులు రాగా డ్రా పద్ధతిలో ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యుల్ కులాల అభివృద్ధి అధికారి ఆర్.బాలరాజు, సోషల్ వేల్ఫేర్ ప్రిన్సిపల్, విద్యార్థుల తల్లిదండ్రులు, సంఘ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

**-ఎఫ్ఎంఎంఎస్ఎస్ కోఆర్డినేటర్ శిరీష**

మరిపెడ,జూన్11,(ప్రభాతవార్త)




మానవ అక్రమ రవాణా ను నిర్మూలించాలని ఎఫ్ఎం ఎంఎస్ఎస్ మండల కోఆర్డినేటర్ నిరుడు శిరీష అన్నారు. మంగళ వారం మండలంలోని వీరారం గ్రామంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టాలని, చిన్నపిల్లల కిడ్నాపర్‌లను గుర్తించి ప్రభుత్వానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. మహిళల ప్రమాద సమయంలో హెల్ప్‌లైన్ నెంబర్లు 100,1098,181,1930 నెంబర్లకు డయల్ చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉచిత బస్సును సద్వినియోగం చేసుకోవాలని ఈ ప్రయాణాన్ని దుర్వినియోగం చేసుకొని మహిళా లోకానికి చెడ్డపేరు తీసుకరావొద్దన్నారు. మహిళలు స్వతంత్ర్యంగా ఆర్థిక సాలంబన కోసం పాడుపడాలని బ్యాంకుల నుండి రుణాలు పొంది పిల్లల ఉన్నత చదువుల కొసం ఖర్చుచేయాలని తద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ శ్రీవాణి, ఆయమ్మ నాగలక్ష్మి, సుగుణ, దేవసుగుణ, ఏకమ్మ, శిరీష, శైలజ, నాగమణి, నర్సమ్మ, భవాని, వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఇచ్చేదెప్పుడో

**-13వ వార్డు కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ కుమార్**

పరకాల, జూన్ 11, (ప్రభాతవార్త)



వానకాలం పంటల సాగు సీజన్ ప్రారంభ సమయం దగ్గర పడుతున్నప్పటికీ రైతుభరోసా ఊసే లేదని పరకాల మున్సిపల్ 13వ వార్డ్ కౌన్సిలర్ శనిగరపు రజిని నవీన్ కుమార్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే రైతుభరోసా పథకం ఈ సారి రైతులకు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా ఉందన్నారు.రుతుపవనాలు ప్రవేశించి వర్షాలు ప్రారంభం కాగానే రైతులు పొలంలో పనులు వేగవంతం చేస్తారని,రైతులకు రైతుబంధు ఇచ్చే తేదీని ప్రకటించకపోవడం ఏంటనీ ప్రశ్నించారు.పెట్టుబడి సాయం కొంద రైతులకు అందిస్తున్న రైతు భరోసా పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయపోవడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం జూన్ పదో తేదీన కటాఫ్‌గా నిర్ణయించి అప్పటి వరకు పాసు పుస్తకాలు ఉన్న ప్రతి రైతుకు రైతుబంధు సాయం ఇచ్చారన్నారు.ఈసారి మాత్రం రైతుభరోసా ఆలస్యం కావడంతో రైతులు ఆందోళనలో ఉన్నారని మండిపడ్డారు.పంపిణీ ఎప్పుడన్న విషయాన్ని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రైతు ఖాతాలలో డబ్బులు జమ చెయ్యాలని డిమాండ్ చేశారు.వర్షాకాలం ప్రారంభమైనందున రైతులకు పెట్టుబడులకు గాను రైతు భరోసా పథకం ద్వారా రైతు ఖాతాల్లోకి ఎకరాకు రూ.7500 జమ చేయాలని రజిని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని చిన్నచూపు చూస్తోందని,రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు.రైతు భరోసా ద్వారా రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేసి ఎరువుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేటి నుంచి మ్రోగనున్న బడిగంట

హనుమకొండ ఎడ్యుకేషన్,మే11,(ప్రభాతవార్త) :



దాదావు 45 రోజుల విరామం తరువాత నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో బడిగంటలు మ్రోగనున్నాయి. వేసవి సెలవులు అనంతరం తిరిగి పాఠశాలలకు వెళ్ళడానికి విద్యార్థు లకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో మొత్తం ప్రాథమిక పాఠశాలలు 304, ప్రాథమికోన్నత పాఠశాలలు 60, ఉన్నత పాఠశాలలు 128 ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 2435 ఉపాధ్యాయులు నేటి నుంచి విధుల్లో చేరనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పుకోవడానికి ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని ఈ నెల 19 వరకు కొనసాగిస్తుంది.

# పారిశుధ్యం నుంచి పరిపాలన దాకా..!

**-హోదాలు తప్ప..విధులు దిబ్బ!**

**-పరకాలలో ప్రభుత్వం తీరు!**

పరకాల-ప్రభాతవార్త:

పరకాల..అది ప్రస్తుతం పురపాలక సంఘం.అంతకుమించి నియోజకవర్గ కేంద్రం.ఇక్కడ పరిపాలన దక్షత కోసం ప్రభుత్వం తరపున అన్ని శాఖలకు సంబంధించిన కార్యాలయాలను కేటాయించింది.ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో పాటు సిబ్బందిని సమకూర్చింది.అయితే వాళ్లు తమ హోదాలు తప్ప,విధులను విస్మరించారనే ఆరోపణలు ఉన్నాయి.ఎంతంటే పారిశుద్ద్యం నుంచి మొదలుకంటే పరిపాలన వ్యవస్థ దాకా ఏ ఒక్కరు విధులు నిర్వహించిన దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇక్కడ పురపాలక సంఘంలో కమిషనర్ లాంటి అధికారులతో పాటు సిబ్బంది ఉన్నారు.పాలకవర్గంగా చైర్మన్,కౌన్సిలర్లు ఉన్నారు.వీళ్లంతా పేరుకే.ఎక్కడా వీరి ఉనికి కనిపించదు.అలాగే ఎక్సైజ్ శాఖ ఉంది.అక్రమ మద్యం విక్రయాలను,గుడుంబా లాంటి మత్తు పదార్థాలను అరికట్టాల్సి ఉంది.ఆ శాఖకు పరకాలలో సర్కిల్ కార్యాలయం కూడా అద్దె భవనంలో కొనసాగుతోంది.వాళ్ల పరిధిలో ఎన్ని బెల్ట్ షాపులు నడుస్తున్నా ఆదాయమే మిన్న తరహాలో మిన్నకుండిపోతున్నారు.దినదినం పెరుగుతున్న జనాభా,వాహనాల రద్దీతో రహదారులలో సామన్య జనం నడువలేని దుస్థితి.ట్రాఫిక్ నియంత్రణ కోసం ఇక్కడ పోలీసులు తీసుకున్న చర్యలు శూన్యం.ఆ శాఖకు ఇక్కడ ఒక ఏసిపి కార్యాలయం,సర్కిల్ పరిధి కూడాను ఉంది.ఏదైనా గొడువ జరిగి పోలీస్ స్టేషన్‌కు పోతే అక్కడ సిబ్బంది 100కు ఫోన్ చేయకపోయినవ్ అంటూ పట్టించుకోకపోవడం




విడ్డూరం.100కు ఫోన్ చేస్తే అది ఉలకదు,పలకదు,రెవెన్యూ శాఖ అసలు ఇక్కడ పని చేస్తోందా అనే సందేమాలు వ్యక్తం అవుతున్నాయి.అలాగే ఐబి శాఖ,ఆర్ అండ్ బి శాఖలు అసలు ఇక్కడ ఉన్నాయా? దాంతో పాటు మైనింగ్ శాఖ అనేది ఒకటి ఉందా అని సందేహాలు ఇక్కడ వెల్లువెత్తుతున్నాయి.ఇక్కడ అక్రమంగా ఇసుకను తోడేస్తున్నారు.చెరువుల శిభాలు కబ్జాకు గురి అవుతున్నాయి.రోడ్లు కొట్టుకుపోయి సంవత్సరాలు గడిచినా పట్టించుకోరు.అలాగే పశుసంవర్థకశాఖ ఇక్కడ ప్రధానంగా చెప్పుకోవాలి.ఎందుకంటే గొర్రెలు, మేకలు, గోవులను ప్రతి రోజు యథేచ్ఛగా వధించి మాంస విక్రయాలు కొనసాగిస్తున్నారు.పశువైద్యాధికారి ఆ జీవాలు ఆరోగ్యకరమైనవని ధ్రువీకరించాలి.దానికి పురపాలక సంఘం ముద్ర వేసి ఇవ్వాలి.అప్పుడే ఆ జీవాలు వధించడానికి అవకాశం ఉంటుంది.అలాంటి నియమాలు,నిబంధనలు అస్సలు కానరావు.అంతేకాకుండా ప్రభుత్వ ఆధీనంలో పలు శాఖల తీరుకూడా అధ్వానం.వారంతా కేవలం హోదాలు,జీతాలకే పరిమితమనే ఆరోపణలు కోకొల్లలు.పరకాలలో ఏ ఒక్క శాఖ కూడా తయ పరిధిలో తీసుకునే చర్య గురించి చేపట్టిన పనులు శూన్యమని పలువును ఆరోపిస్తున్నారు.దరిమిలా పారిశుద్ద్యం నుంచి పరపాలన వరకు పరకాలలో ప్రభుత్వ శాఖల తీరు ఇదని జనం విస్మయం వ్యక్తం చేస్తున్నారు.జవాబుదారితనం లేని దానికి ఇంతకంటే ఇంకా ఏమీ కావాలని ప్రశ్నిస్తున్నారు.అలాగే ఇక్కడ లేబర్ ఆఫీస్ కార్యాలయం కూడా కొనసాగుతోంది.కార్మిక సెలవు దినాలు,వారంలో ఒకరోజు సెలవు దినంను అమలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.ఇక్కడ ఏ ఒక్క షాపును తనిఖీ చేసిన దాఖలాలు లేవని దినసరి కూలీలు ఆరోపిస్తున్నారు.కొలతలు తూనికల శాఖ అనేది ఒకటి ఉందన్న విషయం కూడా జనాలకు తెలియకుండా పోయేటా చేశారు.కూరగాయలు, చేపలు, చికెన్, మటన్ విక్రయ కేంద్రాలలో కిలోకు 200గ్రాముల వ్యత్యాసం వస్తున్నా కిమ్మనకుండా ఖరీదు చేసి మోసానికి గురి అవుతున్నారు.అలాగే ప్రజాపాలన నేపథ్యంలో అర్హులను ఎంపిక చేసే ప్రక్రియలోనూ సర్వేలు చేస్తూ అర్హులకు ఆసరా లేకుండా చేసే యోచన చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి అర్హుడికి గ్యారంటీలతో పాటు సంక్షేమ పథకాలు అందించే దిశగా కాంగ్రెస్ పాలకులు పాటుపడాలని కోరుతున్నారు. బిఆర్ఎస్ పాలనలో ఆ పార్టీ వర్గీయులకే సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరిందని ఆరోపణలు పరకాల ప్రాంతంలో కోకొల్లలు. కాగా కాంగ్రెస్ ప్రజాపాలనా ఎలా ఉంటుందో అనేది ప్రజల సందేహం కోసమెరుపు.

## మృగశిర వచ్చినా..

**-తీవ్ర వడగాడ్పులు,ఉక్కపోత**

**-43డిగ్రీలు నమోదు**

**-జూన్ వచ్చిన తగ్గని వేసవి తాపం**

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన**

పరకాల-ప్రభాతవార్త:

రోహిణి కార్తె వెళ్లిపోయి మృగశిర కార్తె వచ్చినా భానుడి తాపం తగ్గలేదు.సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిప్పుల వర్షం కురిసినట్టుగా వుంది పరిస్థితి.తీవ్ర ఎండ,వడగాడ్పులు,ఉక్కపోతతో జనం విలవిలలాడిపోయారు.ఉదయం 7గంటల నుంచే ఎండ చుర్రుమనిపించింది.పది గంటల నుంచి రోడ్లపై క్రమేపి జనసంచారం తగ్గిపోయింది.ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడే విధంగా పరిస్థితి తయారైంది.మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు రహదారులు నిర్మానుష్యంగా మారాయి.ప్రైవేట్ వాహనాల రాకపోకలు బాగా తగ్గిపోయాయి.ఫ్యాన్ వేస్తే సీలింగ్ నుంచి వేడి గాలులు వస్తుండడంతో మధ్యాహ్నం వేళ ఇళ్లల్లో కూడా వుండలేని పరిస్థితి నెలకొంది.రాత్రి ఎనిమిది గంటల సమయంలో వేడిగాడ్పులు వీస్తూనే వున్నాయి.గతంలో ఎన్నడూ జూన్ నెల రెండో వారంలో ఈ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కాలేదని పలువురు వృద్ధులు అంటున్నారు.

**రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు**

డివిజన్‌లో అత్యధిక మండలాల్లో ఆది,సోమవారాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైబడి నమోదయ్యాయి.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావోద్దని,వడదెబ్బకు గురైతే వెంటనే సమీపంలోని ఆస్పత్రికి వెళ్లి వైద్య సేవలు పొందాలని వైద్య,ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు.ముఖ్యంగా వృద్దులు,చిన్న పిల్లలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని,వీలైనంత వరకు అధికంగా నీరు తాగాలని,ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు.

## ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించాలి

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలం కలివేరు గ్రామపంచాయతీలోని లింగాల కాలనీ గ్రామంలో సీఆర్‌పీఎఫ్ పోలీసు క్యాంపు ఎదురుగా ఉన్న సందులో కరెంటు స్థంబానికి కింది భాగంలో ఒక ట్రాన్స్ ఫార్మర్ ఉందని, ఎవరినా ఆ విద్యుత్ స్థంబాన్ని ముట్టుకునే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని కావున వెంటనే ఆ ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించాలని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ చర్ల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ .. ఈ ట్రాన్స్ ఫార్మర్ స్థంబానికి కింది బాగనే ఉండడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు అనేకమంది ప్రమాదానికి గురయ్యే పరిస్థితి ఉందని, ఇది రహదారి కావడంతో ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నక్రమంలో అలసిపోయి పట్టుకుంటే కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉందని అన్నారు. కావున విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి ఈ ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు ఇర్ప సమ్మక్క, మండల నాయకురాలు బొర్ర సమ్మక్క, రామలక్ష్మి, నాగమణి, ఇర్ప వెంకటేష్, కణితి రమణ, తదితరులు పాల్గొన్నారు.




# తొర్రూరు వార్త

## బడికి వేళాయె

**-ఆట పాటలకు ఇక టాటా..**

**-నేటి నుంచి పాఠశాలలు పున:ప్రారంభం**

**-అందని పుస్తకాలు..ఏకరూప దుస్తులు**

**-19 వరకు కొనసాగతున్న బడిబాట**

పరకాల-ప్రభాతవార్త:

పాఠశాలలే నేటి నుంచి పున:ప్రారంభం కానున్నాయి.దాదాపు 40రోజులు ఆడి పాడిన చిన్నారులు సెలవులకు స్వస్తి పలికి పుస్తకా సంచి తీసుకొని బడిబాట పట్టనున్నారు.వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు బుధవారం నుండి పున:ప్రారంభం కానున్నాయి.పాఠశాలలు పున:ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాల గదులు, పరిసరాలు, మూత్రశాలల శుభ్రతతో పాటు త్రాగునీరును ఏర్పాట్లు చేస్తున్నారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నప్పటికీ ఇప్పటివరకు ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాలు పాఠశాలలకు పంపిణీ జరగలేదు.పరకాల డివిజన్ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు,కస్తూర్బా పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, గురుకులాలతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో తరగతులు ప్రారంభం కానున్నాయి.సుమారు రూ.13వేల మంది విద్యార్థులు తరగతులకు హాజరుకానున్నారు.పుస్తకాలు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు పాఠశాల ప్రారంభమైనా చదువుకోలేని పరిస్థితులు నెలకొన్నాయి.ఈ నెల 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించేలా ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పాఠ్యపుస్తకాలు కొంతమేరకు చేరుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.సంతోషంతో విద్యార్థులను బడికి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.పాఠశాలలు పున:ప్రారంభమవుతున్న నేపథ్యంలో పాఠశాలల్లోని సమస్యలు విద్యార్థులకు స్వాగతం పలకనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అమ్మ బడి ప్రతిష్టాత్మకంగా చేపట్టినప్పటికీ వాటిలో కొన్నింటిని మాత్రమే ఎంపిక చేయడంతో మిగతా పాఠశాలల్లోని సమస్యలు యథావిధంగానే ఉన్నాయి.గతంలో మాదిరిగానే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కొనసాగనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.మొదటి రోజు నుంచే పాఠశాలల్లోని వసతులు,సౌకర్యాలపై దృష్టి సారించి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని,పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అధికారులు సూచిస్తున్నారు.పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు త్వరలో అందిస్తే ఈ విద్యా సంవత్సరం విద్యాప్రణాళిక సవ్యంగా సాగే అవకాశం కనిపిస్తోంది.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

దుమ్ముగూడెం ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల, పాల్వంచ, ఇల్లందు ఆస్పత్రులకు డయాలసిస్ యూనిట్లు మంజూరు చేయడం చాలా సంతోషకరమని కనుబుద్ది దేవా అన్నారు. ఒక్కొ ఆసుపత్రికి ఐదు మిషన్ల చొప్పున 15 డయాలసిస్ మిషన్లను ఏర్పాటు చేస్తూ ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య విధాన పరిషత్ తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. గత ప్రభుత్వంలో ఉమ్మడి జిల్లా అభివృద్ధి నోచుకోలేదు. అభివృద్ధిలో జిల్లా వెనుక పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాని అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఒక్కొక్క ఆసుపత్రికి 5 యూనిట్ల చొప్పున మూడు ఆసుపత్రులకు 15 యూనట్లు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పెద్దలను కలిసి దుమ్ముగూడెం మండలానికి కూడా డయాలసిస్ కేంద్రం వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, ఉమ్మడి ఖమ్మం మంత్రుల తుమ్మల నాగేశ్వరరావుకి, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్యకి, జిల్లాలోని ఉన్న నియోజకవర్గ ఎమ్మెల్యేలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జిల్లాలో ప్రజాప్రతినిధులను అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం చేయాలి

## -ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

భువనగిరి ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, ప్రత్యేక ఆహ్వానితులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు మాట్లాడుతూ.. అందరికీ విద్యావకాశాలను కల్పించాలనే రాష్ట్ర ప్రభుత్వం విద్యా కమీషన్‌ను ఏర్పాటు చేస్తున్నదన్నారు. విద్యాశాఖ మీద ప్రత్యేక సమీక్ష నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. గ్రామ పంచాయతీ పనులు పురోగతిలో ఉన్నవి వెంటనే పూర్తి చేసుకోవాలని, వర్షాలు ప్రారంభమైనందున రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, ఎస్టిమేషన్స్ వేసి అనుమతుల కోసం పంపాలని, శాంక్షన్ అయిన పనులను పూర్తి చేసుకోవాలని, గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని, పంచాయతీరాజ్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులను తనిక్షీ చేయాలని, మిషన్ భగీరథ పనులను అత్యంత ప్రాధాన్యతగా భావించి పూర్తి చేసుకోవాలని, ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా చేయాలని, పైప్ లైన్ల లీకేజీలను అరికట్టాలని, పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున విద్యార్థుల సౌకర్యం కోసం మారుమూల ప్రాంతాలలో ఆర్‌టీసీ బస్సులను నడపాలని, అలాగే ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహా లక్ష్మి పథకం క్రింద ఉచిత ఆర్‌టీసీ బస్సు సౌకర్యం మహిళలు ఉపయోగించుకునేలా చూడాలని, ఆర్టీసీ బస్సులు అన్ని స్టేజిలలో ఆపాలని, ఆర్టిసి డిపో మేనేజరును ఆదేశించారు. అధికారులు ప్రభుత్వంలో ఒక భాగమని, ఈ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తున్నదని, అధికారుల పాత్ర గణనీయంగా ఉంటేనే ప్రభుత్వం ముందుకు సాగుతుందని, కష్టంతో కాకుండా ఇష్టంతో పనులు చేసుకుందామని, వర్షాలు వస్తున్నందున జబ్బులు ప్రారంభమవుతాయని, గ్రామాలలో పారిశుధ్య, తదితర పనుల్లో జిల్లా మొదటి స్థానంలో



ఉంటుందనే సంకేతం ఇవ్వాలని, జిల్లాకు మంచిపేరు తెస్తారని ఆశిస్తున్నానని, జిల్లా కలెక్టర్ అన్ని శాఖలతో పనులు తీసుకోవాలని, ఎవరైనా పనిచేయకపోతే ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవాలని, ప్రజా ప్రతినిధులందరూ అధికారులతో కలిసి అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుదామని అన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలో అన్ని సబ్జెక్టులను బోధించేలా చర్యలు తీసుకోవాలని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలతో పాఠశాలల వసతులను ఎప్పటికప్పుడు గమనించి పనులు పూర్తి చేయించాలని, పాఠశాలలు తిరిగి ప్రారంభం అవుతున్నందున పిల్లలకు పరిశుభ్రత, పారిశుద్య చర్యలతో శుచిగా, శుభ్రంగా మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేయించాలని, రోడ్ల మరమ్మత్తులను చేపట్టాలని, మిషన్ భగీరథ పథకం క్రింద ప్రభుత్వం పాఠశాలలన్నింటిలో త్రాగునీరు వసతి కల్పించాలని, మంచినీటి ట్యాంకులను క్లోరినేషన్ చేయించాలని, గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తతతో ఉండాలని, కొలనుపాక పర్యాటక ప్రాంతం కాబట్టి ఆలేరు కొలనుపాక హైలెవల్ బ్రిడ్జి పనులు చేపట్టాలని కోరారు. సమావేశంలో వ్యవసాయం, పౌర సరఫరాలు, విద్య, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, నీటిపారుదల, మిషన్ భగరీథ, ఉద్యానవనం, గ్రామీణాభివృద్ధి, వైద్యం, వివిధ సంక్షేమ శాకల జిల్లా అధికారులు కార్యక్రమాల అమలు, లక్ష్యాలను, ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌లు కే.గంగాధర్, పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకూ నాయక్, జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల పరిషత్ అధ్యక్షులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రభాతవార్త, సూర్యాపేట :

భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం, భారతీయ న్యాయ సంహిత నూతన చట్టాలు 2023పై ప్రతి ఒక్కరికి పోలీసులకు శిక్షణ ఇవ్వడంలో భాగంగా జిల్లా ఎస్పీ రాహూల్‌హెగ్డే రెండవ రోజు శిక్షణ శిభిరం నిర్వహించారు. సందర్భంగా సీనియర్ అడ్వకేట్, డిటెక్టివ్ ట్రైనింగ్ సెంటర్ అధ్యాపకులు డా.సాంబమూర్తి, చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై పూర్తి అవగాహన, నైపుణ్యం ఉంటేనే వాటి అమలు సాధ్యమని, కోర్టుల్లో కూడా కేసులను గెలవచ్చని, నేరస్తులకు శిక్షలు అమలు చేయడం సాధ్యమవుతుందని ఎస్పీ రాహూల్‌హెగ్డే అన్నారు.

# ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

గుండాల ప్రభాతవార్త:



నూతన విద్యా సంవత్సరం ప్రారంభం దృష్ట్యా గుండాల మండల వనరుల కేంద్రం నుంచి అన్ని గుండాల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు జాతీయ ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుద్దాల ప్రధానోపాధ్యాయులు, గుండాల మండల్ ఎంఎన్ఓ గంధం చంద్రకళ, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు శ్రీరంగం నరసయ్య, దారా శ్రీనివాసులు, పరశురాములు, మల్లేష్, సీఆర్‌పీలు దేవనబోయిన లింగయ్య బసవ లింగం, ఎంఐసి నరేష్, కంప్యూటర్ ఆపరేటర్ తాండ్ర శోభన్ బాబు, మెసెంజర్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే కుంభం

## మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే కుంభం

## -పలు సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం పట్టణంలోని అర్బన్ కాలనీ పరిధిలోని ఒకటవ వార్డు, 15వ వార్డు, 10వ వార్డులోని హౌసింగ్ బోర్డులలో పర్యటించారు. వివిధ కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. రైల్వే బ్రిడ్జి అండర్ పాస్ సమస్యలు స్థానికులతో విచారించి తక్షనమే అధికారూల సమక్షంలో సమస్యను పరిష్కరించారు. ఎన్నో సంవత్సరాలుగా అర్బన్ కాలనీ వాసులకు రైల్వే గేట్ సమస్యగా మారి అత్యవసర పరిస్థితుల్లో, ఏదైనా మెడికల్ ఎమర్జెన్సీ వచ్చినప్పుడు ఎలాంటి సదుపాయం లేక బాధపడుతున్నట్లు గ్రహించి తాత్కాలిక అంబులెన్స్, టు వీలర్, త్రీ విలర్ వెళ్లే విధంగా సమస్యను పరిష్కరించారు. అధికారులు, మున్సిపల్ చైర్మన్ బృందంతో చర్చించి వారి సూచనలతో రూ.24లక్షల



నిధులతో ఇట్టి పనులను వెంటనే అమలు చేయాలని కొబ్బరికాయ కొట్టి ప్రారంబించారు. అలాగే పాత స్మశాణ వాటిక డేడ్ అండ్ లైన్ మున్సిపల్ లేఅవుట్ ప్రకారం రోడ్డు పనులను పరిశీలించారు. హౌసింగ్ బోర్డులోని డ్రైనేజీ వ్యవస్థను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ కాంగ్రెసన నాయకులు, స్థానిక యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిని ముస్లిం మైనారిటీలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాలో ఏర్పాట్లు చేయాలలని, అంజుమన్ ఇస్లాహుల్ ముస్లిమీన్ ఆధ్వర్యలో క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసి చర్చించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ చైర్మన్, కమిషర్‌లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంజుమన్ జిల్లా అధ్యక్షులు ఎంఏ.రహీం మాట్లాడుతూ.. ఈనెల 17వ తేదీన రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని హైదరాబాద్ చౌరస్తా వద్ద గల ఈద్గాలో, భోనగిరి చెరువు కట్ట కింద గల నూతన ఈద్గాలో ప్రత్యేక ప్రార్థన కోసం ఏర్పాట్లు చేయవలసిందిగా, అదేవిధంగా రెండు ఈద్గాలలో శాశ్వతంగా మౌలిక వసతులు కలిపంచాలని కోరడంతో వెంటనే స్పందిచించిన ఎమ్మెల్యే వసతులు కల్పిస్తానని హామీ ఇవ్వడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇక్బాల్ చౌదరి అమీన్, మైమన్, షారూఖ్, ఇంతియాజ్, ఇస్తే సుజావుద్దీన్, రఫీ ఉద్దీన్, గౌరీ ఓవైస్ చిస్తి మజార్, హామీద్ పాల్గొన్నారు.

# ఘనంగా ఆత్మీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆలేరు ప్రభాతవార్త:



సిద్ధార్ధ విద్యాలయం 2005-2006 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. బడిలో చదువుకున్న విషయాలు, ఉపాధ్యాయులు బోధించిన పాటలను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల వ్యవస్థాపకుడు పాపకరి మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ప్రసన్న, ఉపాధ్యాయులు షాదుల్లా, భాస్కర్, గౌస్, కనకయ్య, విద్యార్థులు మామిడాల భానుచందర్, కొత్త శ్రీకాంత్ రెడ్డి, అబ్బా గోని కిషోర్, బండారు రాజేందర్, రాకేవ్ రెడ్డి, నరేష్, లావణ్య, శ్రావణి, జ్యోతి, సింధు, స్వాతి, సంధ్య, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురవుతున్న స్మశాణ వాటిక స్థలాన్ని కాపాడాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



కబ్జాకు గురవుతున్న స్మశాణ వాటిక స్థలాన్ని కాపాడాలని, కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుర్కపల్లి మండలం గోపాలపురం గ్రామంలోని సర్వే నెంబర్ 227లో గల స్మశాన వాటిక స్థలాన్ని అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆక్రమణ చేసుకొని కబ్జా చేస్తున్నారని, అట్టి వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. మండలంలోని అన్ని గ్రామాల్లో అసైన్మెంట్ భూమి అన్యాక్రాంతం అవుతుంటే చూసీచూడనట్టు రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దాచారం స్వామి, కనకయ్య, మల్లెబోయిన రాజు, కూర యాదగిరి, కూర కర్ణాకర్, చిన్న చంద్రయ్య, నాగాయపల్లి అంబదాసు తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం

## కార్యదర్శి వి.మాధవి లత

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:


ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం 9 గంటలకు భువనగిరి జిల్లా కోర్టు ఆవరణలో సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.మాధవిలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశానుసారం, యాదాద్రి భువనగిరి జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ సదస్సులో ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, వ్యాపారులు, వివిధ కర్మాగారాల యజమాన్యాలు, ప్రజలు పాల్గొని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాలల హక్కుల పరిరక్షణ కోసం, బడి ఈడు పిల్లలు బడిలో ఉండే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు.

# వర్షాలు పడిన తర్వాతే పత్తి విత్తనాలు పెట్టాలి

**-భూమి చల్లబడిన తర్వాతే రైతులు విత్తనాలు విత్తుకోవాలి**
**-మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ**
**-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి తుమ్మల రైతులకు దిశా నిర్దేశం**

*కాటారం, జూన్ 11, ప్రభాతవార్త*

వేసవి సీజన్ వెళ్ళిపోయినా ఎండలు దంచి కొడుతున్నాయి. జిల్లాలో గత మూడు రోజుల నుండి 42 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ పరిస్థితుల్లో రైతులు తొందరపడి పత్తి విత్తనాలు పెట్టోదని జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు అన్నదాతలకు విజ్ఞప్తి చేస్తున్నారు. వాతావరణ శాఖ వర్షాలు వస్తాయని చెపుతున్నా ఎప్పుడొస్తాయో తెలియదని, అయినా కొందరు రైతన్నలు ఆర్బటంగా పొడి దుక్కులు దున్నీ ఏ మాత్రం పదును లేకుండానే పత్తి విత్తనాలు విత్తుతున్నారని, పొడి దుక్కిలో విత్తనాలు నాటడం వలన మొలకలు సరిగా రావని నిపుణులు చెపుతున్నారని, అందుకే పదును లేకుండా విత్తనాలు వేయవద్దని ఇప్పటికే జిల్లా కలెక్టర్ వ్యవసాయ అధికారులు సైతం రైతు సమావేశాలు పెట్టి తగు సూచనలు చేస్తున్నారు. విత్తన డీలర్లు పదే పదే చెప్పినా వినకుండా నాటుతున్నట్లు సమాచారం. ఇప్పుడు విత్తనాలు నాటడం వలన రైతులు తీవ్ర నష్టాలను చవి చూడల్సి వస్తుందని, సరైన వర్షాలు పడి రోహిణి కార్తె ముగింపు దశలో మెట్ట దుక్కిలో విత్తన మొలక శాతం తక్కువగా ఉంటుంది. భూమిలో వేడికి విత్తనాలు మొలకెత్తవు. సమావేశాలు పెట్టి చెప్పినా రైతులు వినడం లేదు, పదును లేకుండా విత్తనాలు పెట్టి ఆర్థికంగా నష్టపోవద్దు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధి కారులు విజ్ఞప్తి. లేదా రోహిణి కార్తె పోయాక



భూమి చల్లబడిన తర్వాత దయ చేసి రైతులు విత్తనాలు నాటు కోవాలని వ్యవ సాయ శాఖ అధి కారులు విజ్ఞప్తి చేస్తున్నారు. బెట్ట దుక్కుల్లో విత్తనం మొలక శాతం రాకపోతే మళ్ళీ మళ్ళీ విత్తనాలు నాటుకుంటూ పోతే ఎకరాకు సుమారు ఇరవై వేల రూపాయల వరకు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని నిపుణులు చెపుతున్నారు. ఈ విషయాలను రైతులు సరైన సమయంలో వర్షాలు పడ్డ తర్వాత మాత్రమే విత్తనాలు నాటాలని, దాని ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని, అంటున్నారు. ఈ నెలలో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు ఒకిట రెండు వర్షాలు వచ్చిన తరువాత మాత్రమే పత్తి విత్తనాలు నాటుకోవాలి తద్వారా విత్తన మొలక శాతం అధికంగా ఉంటుందని, అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంటుందని, కాటారం వ్యవసాయ శాఖ అధికారి గిరి రామకృష్ణ తెలిపారు.

# పీహెచ్‌సీల్లో ఓపీకేంద్రాలను మరింతగా పెంచాలి

**- ఈనెల 20న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం**
**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఈనెల 20న మొదటి దశ జాతీయ నులిపురుగల నిర్మూలన కార్యక్రమం జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం తదితర అంశాలపై జిల్లా అధికారులతో టాస్క్‌ఫోర్స్ సమా వేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతీ సంవ త్సరంలో ఆరునెలలకోసారి రెండుసార్లు ఈ నులిపురుగుల నిర్మూలన కార్య క్రమం జరుగుతుందని తెలిపారు. ఈ ఆల్బెండజోల్ మాత్ర నులి పురుగుల సంక్రమణను నియంత్రించుటలో సహాయపడుతుందని, జిల్లాలోని అన్ని కళాశాలలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1-19ఏళ్ల వయసుగల పిల్లలందరికి ఉచితంగా ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ప్రతీ విద్యాసంస్థల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ కింద ఏఎన్ఎంలు, ఆశాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నులిపురుగుల పట్ల విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అలాగే సరిపడా ఔషధ గుళికలు అందుబాటులో ఉండేలా సరిచూసుకోవాలన్నారు. ప్రతీ కేంద్రంలో పీహెచ్‌సీ డాక్టర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పరిశుభ్రమైన తాగునీరు, గ్లాసులు తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలన్నారు. చేతుల పరిశుభ్రతపై విద్యార్థులు, చిన్నారులకు పోస్టర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, దీనిపై యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించాలని తెలిపారు. అదేవిధంగా జిల్లాలో మొత్తం 16ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పీహెచ్‌సీల్లో ఓపీ సేవలను మరింతగా పెంచాలని సూచించారు. అలాగే డాక్టర్లు సిబ్బందికి తప్పనిసరిగా బయోమెట్రిక్ విధానంలో అటెండెన్స్ తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా రోస్టర్ ప్రకారంగా డాక్టర్లు సిబ్బంది తమ విధులు నిర్వహించాలని, లేదంటే కఠినచర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు టీ-హబ్ నమోదును పూర్తి చేయాలన్నారు. సిహెచ్‌సీలలో సిబ్బందికి సమావేశాలు ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయిలో పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలను సందర్శించి పర్య వేక్షించాలని, ప్రోగ్రామింగ్ అధికారులు డిప్యూటీ డీఎంహెచ్‌ఓలను ఆద ేశించారు. పెండింగ్‌లో ఉన్న ఆస్పత్రులు, ల్యాబ్‌ల అక్రెడిటేషన్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వాటి నివేదికలను వెంటనే సమర్పించాలని తెలిపారు. అనంతరం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన పోస్టర్లను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో డీఎంహెచ్‌ఓ హరీష్‌రాజ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈవో కె.రాము, డీఐఈఓ ఆంజనేయరాజు, డీడబ్ల్యుఓ జయంతి, డీఐఓ డా.మహేందర్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.సుధీర్, ప్రోగ్రాం అధికారులు, డీఈఎంఓ ప్రభాకర్, సిహెచ్‌ఓ జైపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి గ్రామ భూనిర్వాసితులకు భూ చట్టం ప్రకారం పరిహారం వచ్చేలా చూస్తా...

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*గణపురం, ప్రభాతవార్త*

మండలంలోని కేటికే ఓపెన్‌కాస్ట్ గని 3 విస్తరణలో భూములు కోల్పోయిన మండలంలోని కొండంపల్లి గ్రామ భూ నిర్వాసితులకు భూ చట్టం ప్రకారం పరిహారాన్ని అందించేలా కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడిఓసి మీటింగన హాల్ లో సింగరేణి ఓసి-3 భూసేకరణలో భూమాలు కోల్పోయిన కొండంపల్లి గ్రామస్తులతో జరిగిన డిఎల్ఎల్‌సి జిల్లా స్థాయి చర్చల కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ...వ్యవసాయ భూములకు ధరలకు అనుగుణంగా కొండంపల్లి గ్రామ భూ నిర్వాసితులకు భూ చట్టం ప్రకారం పరిహారం అందేలా చూస్తానని తెలిపారు. భూ నిర్వాసితులకు ఎలాంటి



నష్టం జరుగకుండా అధికారులు న్యాయం చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, సింగరేణి జీఎం హాబీబ్ హుస్సేన్, ఎస్ఓటు జీఎం కవింద్ర, తాసిల్దార్ మురళీధర్ రావు తదితరులు ఉన్నారు.

# మహిళా రైతులకు సబ్సిడీపై డ్రోన్‌లు

**వెంకటాపూర్ ఏపిఎం రవి**

*వెంకటాపూర్, జూన్ 11, ప్రభాతవార్త :*

స్వయం సహాయక సంఘంలో ఉన్న మహిళలు, మహిళా రైతులు ఎవరైనా సరే వారికి వ్యవసాయం ఉండి ఉంటే సబ్సిడీపై డ్రోన్ లు ఇస్తామని వెంకటాపూర్ ఏపీఎం రవి తెలిపారు. డ్రోన్‌కు ఒక్కంటికి రూ. 5 లక్షలకు గాను 50 శాతం సబ్సిడీపై రూ. 2 లక్షల 50 వేలకు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న మహిళా రైతులు మీ క్లస్టర్ పరిధిలో ఉన్న సీసీలకు లేదా మండల సమాఖ్య కార్యాలయానికి రైతు యొక్క సంఘ సభ్యురాలు తన పూర్తి వివరాలతో గ్రామం సంఘం పేరుతో సహా ఫోన్ నెంబర్‌తో సహా వెంటనే పంపించాలని ఆయన కోరారు.

# విద్యార్థులు ఉన్నతచదువులు చదివి అభివృద్ధిలోకి రావాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన పథకాన్ని సద్వినియోగంచేసుకుని భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి అభివృద్ధిలోకి రావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆకాంక్షించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని ప్రధాన సమావేశ మందిరంలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద 1వ తరగతితోపాటు 5వ తరగతిలో ప్రవేశం పొందే షెడ్యూల్డ్ కులములకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సమక్షంలో లక్కీడ్రా నిర్వహించినట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.దయా నంద రాణి తెలిపారు. ఈసందర్భంగా 1వ తరగతిలో 34మంది, 5వ తరగతిలో 25మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ పథకం కింద ప్రవేశం కల్పిం చడం జరిగిందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పించిన పథకాన్ని సద్వినియోగంచేసుకుని భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి అభివృద్ధిలోకి రావాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో డీఈవో కె.రాము, సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ జిల్లా కోఆర్డినేటర్ ఎ.నర్సింహులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎంఆర్ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**రైతులను మిల్లర్లు ఇబ్బంది పెట్టవద్దు**
**రైతుల చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి**
**కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లర్లు ధాన్యం ఎగుమతి దిగుమతిలో ఇబ్బందు లకు గురిచేస్తే కఠిన చర్యలు**
**ములుగు అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ సిహెచ్. మహేంద్ జీ**

*ములుగు, ప్రభాతవార్త :*



సిఎంఆర్ ధాన్యం కొనుగోల్లు వేగవంతం చేయాలని ములుగు అడిష నల్ రెవెన్యూ కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాల యంలోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, సివిల్ సప్లై మేనేజర్ బి. రాంపతి తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్ల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ మాట్లా డుతూ సిఎంఆర్ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేయా లని అన్నారు. ధాన్యం కొనుగోలు, ఎగు మతులు, దిగుమతులు, సిఎంఆర్ ధాన్యం విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు త ఈసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్ల అసోసి యేషన్, మిల్లర్ల యజమానులు పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు: కలెక్టర్ ప్రావీణ్య

*నర్సంపేట, ప్రభాతవార్త*



విత్తన వ్యాపారస్తులు కల్తీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య హెచ్చరించారు. మంగళ వారం ఆమె పట్టణం లోని పలు విత్తన షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని విత్తన షాపుల యజమానులు కల్తీ విత్తనాలు విక్రయించినా ఎక్కువ ధరకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రతి రోజు స్టాకు వివరాలతో పాటు సూచికల బోర్డుపై రేట్లు ఇతర అంశాలను రాయాలని, అదేవిధంగా అన్ని రకాల రిజిస్టర్లను ప్రతి రోజు క్రమం తప్పకుండా నిర్వహించాలని రైతులను మోసం చేస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడి కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమెతో పాటు జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్, స్థానిక ఆర్డీవో కృష్ణవేణి, వ్యవసాయాధికారులు, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.